SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 170

విజయవాడ, మంగళవారం 21-9-1965 THE ANDHRA PATRIKA MORNING 4 పుటలు 8 పైసలు

"బాణం" మార్కు పర్ఫ్యూమరీ బిళ్లలు మరియు "రెయిన్‌బో" "RAIN BOW" అతి సువాసన గల అగరుబత్తీలనే ఎల్లప్పుడు వాడండి.
Manufactured by :-
ANUPAMA INDUSTRIES,
12-14 Kazi Sayed St., Bombay 9

టెక్స్‌మో మోటార్లు & పంపులు
Phone: 234
Grams Texmoto


ఒక సంవత్సరము గ్యారంటీ
టెక్స్‌మో ఇండస్ట్రీస్, పార్కు రోడ్, విజయవాడ-1

లడఖ్, సిక్కిం సరిహద్దు ప్రాంతాలపై చైనా సేనల కాల్పులు

సంఘర్షణ రెచ్చగొట్టేందుకు పెకింగ్ దుశ్చర్య : మన సేనలు ఎదురుకాల్పులు జరపని చైనం

తమ భూభాగాన్ని అతిక్రమించినట్లు మనపై అక్రమారోపణ : నాథులా మొదలైన కనుమలన్నింటికీ చేరువగా చైనా సైన్యాల రాక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20.

లడఖ్‌లోని దేమ్‌చోక్ ప్రాంతంలోని దమ్‌బేలేవద సిక్కింలోని నాథులా, దాంగ్ చూయిలా కనుమల ప్రాంతాలలోను మన బలాలను కవ్విస్తూ చైనీస్ సేనలు కాల్పులు జరిపాయి.

భారత సైనికులు ఎదురు కాల్పులు జరపలేదు కాని ఆ విధంగా ఇంకా ఎంతకాలం మన బలాలు ఎదురు కాల్పులు జరపకుండా ఊరుకోగలవో తాను చెప్పజాలనని భారత ప్రభుత్వ అధికార ప్రతినిధి నేటిరాత్రి ఇక్కడ పకటించారు.

లడఖ్‌లోను, టిబెట్‌కు అభిముఖంగా ఉన్న సిక్కింలోను నేరుగా సరిహద్దువరకు చైనా తన సేనలను తరలించింది. చైనీస్ సైనికులు "తగినంత పెద్ద సంఖ్యలోనే" ఉన్నారు.

లడఖ్‌లోని దౌలత్ బేగ్ ఓల్డికి అభిముఖంగా ఉన్న ప్రాంతానికి రావడంతో 20కిలోమీటర్ల నిస్సైన్యీ కృతి మండలంలోకి సేనలను ఎంపబోమని తమకైతామే విధించుకొన్న నిబంధనను చైనాయే ఉల్లంఘించింది.

సిక్కిం సరిహద్దున చైనా, భారత సైన్యాల మధ్య సంఘర్షణ జరిగిందన్న సవచైనా వార్తా సంస్థ చెల్లడించిన వార్త అంబూనా, అమెరికన్ వార్తాసంస్థ ఉదహరించిన వార్తలో నిజం లేదని అధికారులు చెప్పారు.

సిక్కింలో కాని, లడక్‌లో కాని సరి కులు మరి ఏ ఇతర చర్యలు జరిపినట్లుగా వర్తమానం లేదని ఆయన పేర్కొన్నారు.

సిక్కిం సరిహద్దులోని కనుమ లన్నిటికీ బాగా సమీపంలోకి చైనీస్ దళాలువచ్చాయనీ కొన్నిచోట్ల వారు కందకాలు త్రవ్వుకొంటున్నట్లుకూడా కనిపించిందని మన రక్షణ బలగ ప్రధాన కార్యాలయానికి అందిన తాజా సమాచారం వల్ల తెలుస్తున్నది. దౌలత్ బేగ్‌ఓల్డి వద్దనే కాక,కనుమలకు ఈశాన్యంగా 40 మైళ్ల దూరాన ఉన్న హాట్‌స్ప్రింగ్స్ ప్రాంతాలలో కూడా చైనీస్ సైనికుల సంచరించడం కనిపించింది.

పూక్స్ ప్రాంతంలో 50 మంది చైనీయులు గుర్రాలమీద వస్తున్నట్లు కనిపించింది.

నాథులాలోనూ, సిక్కిం సరిహద్దునా మన స్థావరాలపై నిన్నరాత్రి, టాంకుల ప్రాంతంలో ఈ ఉదయము మన స్థావరాలపై చైనీయులు కాల్పులు సాగించారని న్యూఢిల్లీలో అధికార ప్రతినిధి చెప్పారు. మన సైన్యాలు ఎదురు కాల్పులు జరపలేదని, చైనా భూభాగంలోకి మనసేనలు చొరబడ్డాయనే పెకింగ్ ఆరోపణ అసత్యమని, అటువంటి కవ్వింపుచర్యలు సాగిస్తున్నది చైనీయులేనని ఈయన అన్నారు.

హిమాలయ పర్వతాలలో 14,000 అడుగులకన్నా పైచ్చు ఎత్తునవున్న భారత

(మిగతా 3 వ పేజీలో)

సిక్కిం సరిహద్దులు సురక్షితం

సిక్కిం మహారాజు ఉద్ఘాటన

గాంగ్‌టాక్, సెప్టెంబరు 20 : ఎట్టి అవాంతర పరిస్థితినైనా ఎదుర్కొనటానికి సర్వులూ సిద్ధంగా వుండాలని, సిక్కిం మహారాజు పాల్డెన్ థొండప్ నంగ్యాల్ నిన్న ఇక్కడ అన్నారు.

తమ దర్బార్ అధికారులతో మాట్లాడుతూ, ప్రజల స్థైర్యం అత్యున్నతంగా వున్నందుకు, తాము చాలా ఆనందిస్తున్నామని ఆయన అన్నారు. సిక్కిం సరిహద్దు సురక్షితంగా నిర్ధారించబడినదనీ, సురక్షితమనీ ఆయన ఉద్ఘాటించారు.

గాంగ్‌టాక్‌లో ప్రజాజీవితం నిన్న ప్రశాంతంగానే వున్నది.

మన సైనికులు కొత్త స్థావరాలను స్వాధీనం చేసుకొని, సియాల్‌కోట నుంచి ప్రాస్రూర్ వరకు గల రైలు మార్గాన్ని, సియాల్‌కోటకు ఉత్తరవునైవున గల రహదారులను విచ్ఛిన్నం చేశారు.

సియాల్‌కోట రంగంలో మనసేనలు ఈనెల 18వ తేదీన సుచేతగర్‌కు ఉత్తరంగా రెండు మైళ్ళలో ఉన్న శత్రు స్థావరాలు రెంటిని స్వాధీనం చేసుకొన్నాయి. అయితే ఈ రంగంలో పరిస్థితి మొత్తంమీద స్తబ్ధతగా ఉంది.

గత 15 రోజులలోనూ మన పదాతి దళాలు శత్రువుపై బాగా దెబ్బతీసి, సియాల్‌కోటరంగంలో చెప్పుకోతగినంత ప్రాంతాన్ని తమ అదీనంలో ఉంచుకొన్నాయి. ఇందువల్ల సియాల్‌కోట్‌నుంచి శత్రువు జమ్మూ వైపు వెళ్ళుకు రావడానికి ఎంతమాత్రం అవకాశం లేకుండా పోయింది. అసలీ ఉద్దేశంతోనే మన దళాలు సియాల్‌కోట రంగంలోప్రవేశించాయి.

సియాల్‌కోట రంగంలో సుచేతగర్‌కు ఉత్తరంగా రెండు మైళ్ళలో గల సులాసే, నండ్ ఫూర్ అనే రెండు శత్రు స్థావరాలను ఈ నెల 18 న మన దళాలు స్వాధీనం చేసికొన్నాయి.

ప్రస్రూర్ ప్రాంతం పై నిన్న మధ్యాహ్నం జరిగిన విమాన యుద్ధంలో ఒక గ్నాట్ విమానం నష్టమైంది. ఈ విమానం పైలట్ సురక్షితంగా క్రిందికి దిగివేయగాడు. ఈ ప్రాంతంలో కేంద్రీకృతమైన పాకిస్తానీ శకటాల పై మన విమానాలు దెబ్బతీసి, ఆరు శత్రు టాంకులను ధ్వంసం చేశాయి. బుర్కీ ప్రాంతంలో శత్రువులు ఆత్మరక్షణ కోసం ఆ ప్రాంతంలోని కాల్వలను తెగగొట్టి జలమయం చేస్తున్నారు.

చావిండాకు వాయవ్యంగా దాదాపు మైలు దూరంలో ఉన్న బటూర్‌దో గ్రామం పరిసరాలలోని భారతీయ స్థావరంను పాకిస్తాన్ సైనికులు ఎదుర్కొన్నారు. ఈ దాడిని మన దళాలు త్రిప్పికొట్టాయి.

జమ్మూ— సియాల్‌కోట సరిహద్దు నుంచి ఐదు మైళ్ల విస్తీర్ణ ప్రాంతాన్ని మన సేనలు గాలిస్తుండగా 37 మంది పాకిస్తానీ సైనికులకు మృత దేహాలు దొరికాయి. అనేక మరణపాకులు, తేలికరకం మరణపాకులు, స్టెన్‌గన్స్, రైఫిల్స్, టాంక్ విధ్వంసక తుపాకులు మొదలైనవి కూడా మన సేనలకు చిక్కాయి.

లాహోర్ రంగంలో ఇచోగిల్ కాల్వపై ఒక వడవను భారత సైనికులు ధ్వంసం చేశారు. కశ్మీర్ రంగంలో మన దళాలు మరి కొన్ని విజయాలను సాధించాయి.

డేరాబాబానానక్ రంగంలో మన సైనికులు పురోగమిస్తూనే ఉన్నారు. హుస్సేన్‌వాలా ప్రాంతంలో శత్రు సైనికులు టాంకులతో మన దళాలను ఎదుర్కొన్నారు. ఈ దాడిని మన వారు త్రిప్పికొట్టారు. శత్రువు పారిపోతూ రెండు టాంకులను వదలిపెట్టి వేశారు.

—:o:—

మహాత్మా భౌతిక దేహానికి అంత్యక్రియలు

అహమ్మదాబాద్, సెప్టెంబర్ 20 : నిన్న విమాన ప్రమాదంలో మరణించిన స్వర్గీయ బల్వంతరాయ్ మెహతా, ఆయన సతీమణి లంత్యక్రియలు నేటిరాత్రి 8. గంటలకు సబర్మతీ నదీతీరాన యదేశ్వర్‌ఘాట్ వద్ద సంపూర్ణ అధికార లాంఛనాలతో జరిగాయి.



మన సైనికులు పట్టుకున్న పాటన్ టాంకులలో ఒక్కటి. దీనిని ఈ నెల 16 వ తేదీన న్యూఢిల్లీకి తీసుకువచ్చారు.

గడువుకు ముందే చైనాచే కాల్పులు

దురాక్రమణధోరణికొనసాగితే గట్టి ప్రతిఘటన : శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 :

చైనా మన సరిహద్దులను దాటి, దురాక్రమణకు తలపడినట్లయితే, భారతదేశం దానిని గట్టిగా ప్రతిఘటించి, పోరాడగలదని ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి నేడు పార్లమెంట్‌లో సభ్యుల హర్షధ్వానాలమధ్య ప్రకటించారు.

చైనామనకు పంపిన శ్రీముఖం గడువును 72 గంటలపాటు పొడిగించినప్పటికి, సిక్కిం లోనూ, లడఖ్‌లోనూ మన చౌకీలపై అది కాల్పులను ఇప్పుడే ప్రారంభించడాన్నిబట్టి దాని దురాక్రమణ ఉద్దేశం స్పష్టమవుతున్నదని ఆయన అన్నారు.

సిక్కిం, లడక్‌లలోని మన సరిహద్దు చౌకీలపై కాల్పులను ప్రారంభించిన చైనీయులపై ఎదురు కాల్పులు జరపవలసివచ్చినదిగా భారత సైన్యానికి ఆదేశాలు పంపాక అని శ్రీ నాథ్‌పాయ్ అడిగిన ప్రశ్నకు శ్రీ శాస్త్రి సమాధానమిస్తూ చైనా కనుక దురాక్రమణకు దిగినట్లయితే మన శక్తిసంపత్తిని వినియోగించి దేశాన్ని రక్షించుకోగలమని చెప్పారు.

శ్రీ శాస్త్రి అంతకుముందు ఈ క్రింది ప్రకటన చేశారు:

"పెకింగ్‌లోని మనదౌత్య ప్రతినిధికి చైనా నిన్న అందజేసిన మరొక లేఖ పూర్తి పాఠాన్ని సభవారి ముందుంచాను.

"చైనా ప్రభుత్వంనుంచి ఇదివరకు అందిన లేఖకు మనం సమాధానాన్ని ఇచ్చే సందర్భంలో, శాంతి పరిరక్షణకు ఉద్దేశించిన వైఖరినే మనం అవలంబించామన్న విషయం సభవారికి తెలుసు. వాస్తవికమైన లేదాపూహాజనితమైన మన ఇబ్బందులను వివరించడానికొనక, పాకిస్తాన్‌తో అలాంటిదే ఏదోఒక మిషతో మనపై తిరిగి దురాక్రమణ చర్యలను ప్రారంభించడానికి చైనా ఎదురు చూస్తున్నదన్న పంగతి పెకింగ్ వైఖరివల్ల స్పష్టమవుతోంది.

"భద్రతామండలి చర్చల ఫలితమేమిటో తెలుసు కొనడం కోసమే అది తన శ్రీముఖం గడువును పెంచివదిని మనం అభిప్రాయపడుతున్నాము.

"మనకు పంపిన అనేక లేఖలలో చైనా చేసిన ఆరోపణలు ఎలాంటివంటే, వాటి ఆధారంగా నాగరికతగల ఏ ప్రభుత్వం బలప్రయోగానికి దిగబోదు. ఒకవేళ ఆ ఆరోపణలు నిజమైనప్పటికికూడా వాటినిబట్టి ఏ దేశం దురాక్రమణకు తలపడదు.

"పరిహద్దు సక్రమంగా నుర్తించబడి వివాదాస్పదంకాని ప్రాంతాలలో చైనా భూభాగంలో ఏవైనా కట్టడాలు ఉన్నప్పటికీ, వాటిని భారతదేశమే తొలగించివేయాలని మాచించడం కంటే, తానే(చైనా) తొలగించి వేస్తే పెకింగ్ ప్రభుత్వాన్ని నిరోధించేవారు ఎవరూ ఉండరు. ఒకవేళ మనమే వాటిని తొలగించి వేయాలంటే, మన సైనికులు చైనా భూభాగంలోనికి ప్రవేశించనిదే ఆ పని సాధ్యపడదు.

"తమకు చెందిన పశువులను అపహరించుకొని పోయారన్న అలోపణ ప్రాతపదికగా ఏ ప్రభుత్వమూ మరొక ప్రభుత్వాన్ని బెదరించగలదని ఎవరూ వూహించరాదు. అదేవిధంగా నేలాది టిబెట్టు ఈ దేశములో ఆశ్రయాన్ని కోరి ఉండగా, ఒకరిద్దరిని, తమ అభిమతానికి విరుద్ధంగా నిర్బంధించారన్న సాకుపైకూడా ఏ దేశం

(మిగతా 3 వ పేజీలో)

22మధ్యాహ్నం12-30గం.కుపోరు విరమణ:భారత్, పాక్‌లకు ఆదేశం

నెదర్లాండ్ తీర్మానంపైభద్రతామండలి నిర్ణయం

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 20:

భారత్-పాకిస్తాన్ దేశాలు బుధవారం మధ్యాహ్నం 12 30 గంటలకు (భారత కాలమానం (ప్రకారం) పోరు విరమించాలని భద్రతా మండలి నేడు ఆదేశించింది.

ఈ తీర్మానానికి అనుకూలంగా 10 ఓట్లు వచ్చాయి ప్రతికూలంగా ఒక్కటి కూడా రాలేదు. జోర్డాన్ ఓటింగ్‌లో పాల్గొనలేదు.

పోరువిరమణ ఉత్తర్వులు ఇచ్చిన తరువాత ఉభయుల సాయుధ బలాలను ఈ ఆగస్టు 5 నాటి చోట్లకు ఉపసంహరించవలసిందే నీ కూడా ఈ తీర్మానం భారత, పాకిస్తాన్ ప్రభుత్వాలను ఆదేశించింది.

మండలి ఈ తీర్మానంలో కాల్పుల విరమణ, సాయుధసేనల ఉపసంహారం, తనిఖీ చేసేందుకు అవసరమైన సదుపాయాలను సమితి ప్రధాన కార్యదర్శి కల్పించాలని అభ్యర్థించింది. ఆ ప్రాంతంలో పరిస్థితిని విషమించే ఏ చర్యను తీసుకోరాదని అన్నిరాజ్యాలను కోరింది.

నెదర్లాండ్స్ ప్రతిపాదించిన ఈ తీర్మానం సమితి విజ్ఞప్తిలోని సప్తమాధ్యాయాన్ని ఇదమిత్థంగా పేర్కొన లేదు. శాంతికి ముప్పు ఏర్పడి నప్పుడు, భంగం కలిగినప్పుడు, దురాక్రమణ చర్యలు కొనసాగినప్పుడు భద్రతా మండలి తీసుకొనదగు చర్యలు ఆ అధ్యాయంలో ఉన్నాయి.

భద్రతామండలిలోని 11 మంది సభ్యులు సుమారు 14 గంటలపాటు ప్రైవేటుగా సమాలోచనలు జరిపిన అనంతరం ఈ తీర్మానాన్ని రూపొందించటం జరిగింది. మండలి తెల్లవారుఝామున 1 గంటకు (భారత కాలమానంప్రకారం ఉదయం 10.30 గంటలకు, కాస్త ముందుగా మాత్రమే సమావేశం కాగలిగింది.

నెదర్లాండ్స్ప్రతినిధి శ్రీ జె. జి. డిబన్ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ, "ఆసియాలో నెలకొని ఉన్న అంతర్జాతీయ పరిస్థితి దృష్ట్యా, ఇతర ప్రాంతాలకు ఈ పోరాటం విస్తరణను నిరోధించటం అత్యంతఆవశ్యకమన్న" భావం మండలి సభ్యులందరిలోనూ ప్రధానంగా పని చేసిందని చెప్పారు.

"నిగూఢమైన కాశ్మీర్ రాజకీయ సమస్య" కు పరిష్కార మార్గాలను కనుగొనటం రెండవ ముఖ్య లక్ష్యంగా ఆయన పేర్కొన్నారు.

ఈ తీర్మానం పై వోటింగ్ జరిగే ముందు పాకిస్తానీ న్యాయశాఖా మంత్రి శ్రీ ఎస్. ఎం. జాఫర్ మాట్లాడుతూ కాశ్మీర్ ప్రజలను తమ భవితవ్యాన్ని నిర్ణయించుకునేందుకు అనుమతించటం మండలికి గల "ప్రష్టమైన విధి" అని చెప్పారు.

"ఈ తీర్మానాన్ని అమలు చేసేందుకు, శాంతియుత పరిష్కారాన్ని సాధించేందుకు శాయశక్తులా కృషి చేయవలసిందని, ఆ మీదట భద్రతామండలికి నివేదిక సమర్పించవలసిందని సమితి ప్రధాన కార్యదర్శి" ని తీర్మానం అర్థించింది.

"కాశ్మీర్‌విషయంలోనూ, తత్సంబంధమైన ఇతర విషయాలలోనూ అనరిష్ట్ర పంగా ఉన్న విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకునేందుకు తొలి చర్యగా వెంటనే పోరు విరమించటం అత్యవసరమని భద్రతామండలికి నమ్మకం కలిగినట్లు తీర్మానం పీఠిక పేర్కొన్నది.

వోటింగ్ జరిగే ముందు శ్రీ జాఫర్ రెండవ సారి ప్రసంగిస్తూ, తీర్మానంలో గల అంశాలకు తీవ్ర అభ్యంతరం తెల్పారు.

(మిగతా 2 వ పేజీలో)

జోధ్‌పూర్‌పై వెయ్యి పౌనుల బాంబులు

జైపూర్, సెప్టెంబరు 20 : ఒక పాకిస్తానీ విమానం నేటి తెల్లవారుఝామున జోధ్‌పూర్‌మీదికి రెండుదఫాలు వచ్చింది. మొత్తం 12 బాంబులు వేసింది. అందులో రెండు వెయ్యిపౌనుల బాంబులు వున్నాయి.

మన విమాన వ్యతిరేక తతఘ్నులు వెంటనే కాల్పులుజరిపి, శత్రువిమానాలనుతరిమివేశాయి.

కాశ్మీర్‌పై చర్చలకు అగ్రరాజ్యాల హామీ

ఆతర్వాతనే యుద్ధ విరమణకు అయూబ్‌ఖాన్ అంగీకరించే సూచన

రావల్పిండి, సెప్టెంబరు 20 : భారత్, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధ విరమణకై భద్రతా మండలి చేసిన విజ్ఞప్తిపట్ల తమ వైఖరిని పరిశీలించే నిమిత్తం పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేటిరాత్రి అత్యవసరముగా మంత్రివర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఐక్యరాజ్య సమితి చర్యను గురించి విదేశాంగమంత్రి శ్రీ జెడ్.ఎ. భుట్టోతోను, తదితర మంత్రులతోను మంతనాలు జరిపిన అనంతరము నేటిరాత్రి 6.30 గంటలకు శ్రీ అయూబ్‌ఖాన్ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

భద్రతామండలి తీర్మానం : పాక్ అధికారవర్గాలఅసంతృప్తి

భద్రతామండలి తీర్మానంలో తిరిగి కాశ్మీర్ సమస్యను గురించి ప్రస్తావించనందుకు పాకిస్తాన్ అధికారవర్గాలవారు తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు.

యుద్ధవిరమణ అనంతరం కాశ్మీరు సమస్యను పరిష్కరించుకొనేందుకుఉపయుక్తమైనసంప్రతింపులు జరగడానికి అగ్రరాజ్యాలు ఇచ్చితమైన హామీలను ఇవ్వాలని అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ పట్టుబట్టి నట్లు దౌత్యవర్గాలవారు అంటున్నారు.

పాకిస్తాన్‌కు జపాన్ ప్రధాని హితవు

టోక్యో, సెప్టెంబరు 20 : భారత్—పాకిస్తాన్‌ల మధ్య యుద్ధ విరమణకై భద్రతామండలి చేసిన విజ్ఞప్తిని పాటించవలసిందిగా, జపాన్ ప్రధాని శ్రీ ఇసాకోటో నేడు పాకిస్తాన్‌కు సలహా ఇచ్చారు.

కేరళ తీరంలో గుర్తుతెలియని జలాంతర్గామి

త్రిచూర్, సెప్టెంబరు 20 : కేరళలోచావక్కాట్ తీరంలో నేటి ఉదయం గుర్తుతెలియని జలాంతర్గామి ఒకటి కన్పించినదని త్రిచూర్‌జిల్లా కలెక్టరు ఇక్కడ పత్రికలవారికి చెల్లడించారు.

కొంతమంది జాలర్లు ఈ జలాంతర్గామిని చూశారని, వారికి జలాంతర్గామి పొగగొట్టం కన్పించినదని, అది దక్షిణం వైపుగా ప్రయాణం చేయడంకూడా వారు చూశారని ఆయన తెలిపారు.

ఈ విషయాన్ని గురించి కొచ్చిన్ నౌకాస్థావరం ప్రధానాధికారికి లెఫ్టీ, పిన్నాయిలోని నౌకా నిఘా కేంద్రాలకు వర్తమానం పంపామని ఆయన చెప్పారు.

జలాంతర్గామి చావక్కాట్ తీరానికి 20 మైళ్ల దూరంలో కన్పించినట్లు ఆయన తెలిపారు.

గుజరాత్‌ముఖ్యమంత్రి విమానం కూల్చివేత

కాల్పులు జరిపిన విమానం పాకిస్తాన్ వైపుగా వెళ్లిపోయినట్లు అధికారుల ప్రకటన

అహమ్మదాబాద్, సెప్టెంబర్ 20:

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంతరాయ్ మెహతా, ఆయన బృందం నిన్న ప్రయాణించిన విమానాన్ని, గుర్తు తెలియని రెండు విమానాలు కూల్చివేసినట్లు విచారణలో వెల్లడైందని, రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది.

గుర్తు తెలియని రెండు విమానాలు, ముఖ్యమంత్రి ప్రయాణిస్తున్న విమానాన్ని వెంట తరమటం, ఈ ప్రాంతంలోని గ్రామస్థులు చూశారని, అధికార పూర్వకంగా ప్రకటించబడింది.

ముఖ్యమంత్రి విమానంకన్నా ఎక్కువ ఎత్తులో ఎగురుతున్న, గుర్తు తెలియని విమానం, శ్రీ మెహతా విమానంతో సమాంతరమైన ఎత్తుకు వచ్చి కాల్పులు జరిపి, పశ్చిమ పాకిస్తాన్‌లోని బాడిన్ వైపుగా వెళ్లిపోయింది.

విమానంపై ప్రయోగించబడిన కొన్ని గుండ్లు, గుండ్ల తునకలు విమాన శిథిలాలలో కనిపించినట్లు కూడా తెలుస్తున్నది.

భుజకు అరవై మైళ్ల దూరంలో, కచ్ జిల్లాలోని నాలియా పరిసరాల్లో ఉన్న మతాలీ గ్రామం వద్ద, శ్రీ మెహతా ప్రయాణించిన విమానం అగ్ని జ్వాలలు కక్కుతూ కూలిపోయి కనిపించింది.

ఇదివరలో తెలిపినట్లుగా ఆయనతో పాటు మరి నలుగురు, కాక, మొత్తం ఎనిమిది మంది విమానంలో

(మిగతా 2 వ పేజీలో)

కేరళ మంత్రివర్గ అత్యవసర చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 : చైనా కొత్తగా పంపించిన 'హెచ్చరిక' పరిశీలించి చర్చించే నిమిత్తం కేంద్రమంత్రివర్గం అత్యవసర సంఘం నేటి ఉదయం యిక్కడ సమావేశమైంది.

న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజీ

న్యూయార్క్, సెప్టెంబర్ 20

పారంభం ధర	29.85
ముగింపు ధర	

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. భాద్రపద బ॥ ఏకాదశి 1965 సం. సెప్టెంబరు: 21 మంగళవారం మంగళ ఏకాదశి. రా. 6—10; పుష్య మి. రా. 6—31; వర్జ్యం: లేదు.

1965 సం. సెప్టెంబరు: 22 బుధవారం బుధ ద్వాదశి: సా. 3—35; ఆశ్రేష: సా. 4—40; వర్జ్యం: ఉ. 6—20 మొదలు 7—49 వరకు తె. 3—48 మొదలు 5—17 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము తన మనంబునకగు దా
పొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామ సం. భాద్రపద బ॥ ఏకాదశి
మంగళవారం

ఘోర సంఘటన

—:o:—

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంతిరాయ్ మెహతా ఆయన సతీమణి అహ్మదాబాద్ నుంచి మితాపూర్ వెడుతూ మార్గ మధ్యంలో విమానం కూలి దుర్మరణం పాలైనారన్న వార్త దేశాన్ని విషాద విభ్రమాలలో ముంచి వేసింది. మంత్రులు, ఉన్నతాధికారులు ప్రయాణించే విమానాల విషయంలో ఎంతో జాగ్రత్త తీసుకోవడం సహజం. ఉటువంటి మెహతా విమానం పట్టుగలు 2 గంటల వేళ ఎలా కూలిపోయిందో అర్థం కాదు. గుజరాత్ ప్రభుత్వానికి అందిన ప్రాథమిక సమాచారం మేరకు మెహతా విమానాన్ని పాకిస్తాన్ విమానాలు తరిమి కొట్టి వేయడం జరిగితే ఆశ్చర్యపడవలసిందేమీ లేదు. కాగా ముందు ముందు ఇలాంటి ఘోరాలు జరగకుండా కట్టుదిట్టమైన జాగ్రత్త తీసుకోవడం అవసరం. ఇప్పుడీ ఈ దుర్ఘటనను హేద్పు రికగా గ్రహించి పొరపాటు విమానాలకు కూడా ముఖ్యంగా పాకిస్తాన్ భూభాగానికి సమీపంగా వెళ్లే ప్రయాణీకుల విమానాలకు యుద్ధ విమానాల రక్షణ ఏర్పాటు చేయడం సాధ్యమైనంత వరకు రాత్రి పూట విమాన సర్వీసులను నిలిపి వేయడం గురించి ఆలోచించాలి. నాగరికులైనవారు ఇట్టి ప్రమాదకర పరిస్థితులలో ప్రయాణాలు చేయడం అంతా మంచిది కూడా కాదు.

శ్రీ మెహతా, దేశ రక్షణా పోరాటంలో యోధునివలె శత్రువుచేతిలో వీరస్వర్గ మలంకరించారు. స్వాతంత్ర్యోద్యమంలో పెక్కు పర్యాయాలు జైలుకు వెళ్ళి నానా క్లేశాలు అనుభవించారు. స్వాతంత్ర్యం లభించి తరువాతి దేశ భవిష్యత్తును రూపొందించే కార్యక్రమంలో కూడా ప్రముఖపాత్ర నిర్వహించారు. కడచిన రెండేళ్ళుగా గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉంటూ ఆ రాష్ట్ర అభ్యుదయానికి ఎంతో తోడ్పడ్డారు. ఈనాడు దేశంలో అమలులో ఉన్న ఎంచాయతీ రాజ్య వ్యవస్థ ఆయన రూపొందించి సవే ఉటువంటి దేశభక్తుడు, పరిపాలనా దక్షుడు, అయిన వ్యక్తి గతించడం గుజరాత్ కేగాక మొత్తం దేశానికి పెద్దలోటు. వారి దుర్మరణానికి విచారిస్తూ, వారికుటుంబానికి మా హృదయపూర్వక సానుభూతి తెలుపుతున్నాము.

భద్రతామండలి ఆదేశం

(1 వ పేజీ తరువాయి)

మండలి దానిని తిరస్కరించాలని ఆయన కోరారు.

భారత విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా ప్రసంగిస్తూ,పోరు విరమణకు సంబంధించినంతవరకూ ఈ తీర్మానాన్ని భారత్‌కు వర్తింపజేయరాదనీ భారత్ ఇదివరకే అందుకు అంగీకరించిందనీ చెప్పారు.

"పోరు విరమణకు సంబంధించినంతవరకూ ఆ తీర్మానాన్ని పాకిస్తాన్‌కు మాత్రమే వర్తింపజేయవలసి ఉంటుంది. పాకిస్తాన్ పోరు విరమణకు అంగీకరించలేదు." అని కూడా ఆయన విశదం చేశారు.

పోరు విరమణ అమలు కాక మునుపే కొత్తగా సంఘర్షణ ప్రారంభం కాగలదని పాకిస్తాన్ అప్పుడే బెదరించిందని శ్రీ చాగ్లా ప్రకటించారు.

"కాశ్మీర్ సమస్య పరిష్కారం కాకపోతే, ఇంతకంటే విస్తృతమైన పోరాటం జరుగుతుంది. ప్రారంభం కావటం తథ్యమని పాకిస్తాన్ ప్రతినిధి చెప్పనే చెప్పారు." అని శ్రీ చాగ్లా మండలికి తెలియ జేశారు.

"బెదరింపు రావే వచ్చింది. శాంతియుతమైన అంతర్జాతీయ అవగాహన పట్ల పాకిస్తాన్‌కు గల అభిమానం ఏ పాటిదో దీని వల్ల తెలుస్తోంది." అని కూడాభారత విద్యా మంత్రి స్పష్టం చేశారు.

మండలి అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న అమెరికా ప్రతినిధి శ్రీ ఆర్థర్ జె. గోల్డ్‌బర్గ్ మాట్లాడుతూ, పరిస్థితి చిత్రమైనదే కాబట్టి, తీర్మానం కూడా విశిష్టమైనదే" గానే ఉన్నదని చెప్పారు.

ఇది భారత ఉపఖండానికే కాక, అంతర్జాతీయ సమాజానికి కూడా అత్యంత ప్రధానమైన దని శ్రీ గోల్డ్‌బర్గ్ అన్నారు.

ఈ తీర్మానంలో ప్రయోగించిన "ఆదేశం" అన్న పదాన్ని "సర్వం సర్వాధికారం కల దేశాల విషయంలో చులకనగా ప్రయోగించేది కాదనీ" అయితే ఇది ఉభయ దేశాల సార్వభౌమాధికారానికి ఏ విధంగాను భంగకరం కాదనీ ఆయన చెప్పారు.

"మండలి నిర్ణయించిన గడువులోగా పోరాటం ఆంతమై తీరాలి"

ఈ తీర్మానం"పను దృష్టితో" చేసిందని శ్రీ గోల్డ్‌బర్గ్ అభివర్ణించారు.

"ఈ తీర్మానాన్ని ఏ లక్ష్యంతో రూపొందించి, ఆమోదించటం జరిగిందో, ఆ లక్ష్యంతోనే దీని సారాంశాన్ని పూర్తిగా అమలు చేయటం ఆయా ప్రభుత్వాలకు ఇప్పుడు విధాయకం అయింది." అని ఆయన ప్రకటించారు.

"శాంతి సాధనలోనూ, తమ చిక్కుల పరిష్కారానికి శాంతియుత మార్గాలను వినియోగించుకొనటంలోనూ ఇది ఏ దేశాన్ని, ప్రజలను బాధించదు" అని కూడా ఆయన అన్నారు.

బోర్డన్ ప్రతినిధి డా. పరిర్‌సాదీ ప్రసంగిస్తూ ఈ తీర్మానంలో "పొందిక, వాస్తవికత కొరవడ్డాయి"ని ఫిర్యాదు చేశారు.

కాశ్మీర్‌లో ప్లెబిసైట్ విషయమై సమితి గతంలో చేసిన తీర్మానాల ప్రసక్తి లేకుండా, భద్రతామండలి ఆదేశం మీద జరిగే చర్చలు "ఫలప్రదం కాజాలవ"ని ఆయన చెప్పారు.

ఫ్రాన్స్ ప్రతినిధి శ్రీరోజర్ సెడౌ మాట్లాడుతూ ఈ తీర్మానంలో రెండు ప్రధానాంశాలున్నాయని తెల్పారు.

"పోరు విరమణకు ఆదేశం, ఈ క్లిష్టత పరిస్థితికి మూల కారణమైన రాజకీయ సమస్యపై మండలికి గల ఆసక్తి" అన్నదే ఈ రెండు అంశాలు అని ఆయన వివరించారు.

ఫ్రాన్స్ ఈ రెండు అంశాలకు సమానమైన ప్రాధాన్యం ఇస్తున్నదనీ, ఇవి అవినాభావ సంబంధం కలిగినవనీ ఫ్రాన్స్ భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.

నాతనంగా, కట్టుదిట్టమైన కృషి జరపటం అవసరమన్న విషయం మండలి గుర్తించటం అత్యంత ప్రధానం" అని ఆయన విశదంచేశారు

చైనాకు అగ్రరాజ్యాల హెచ్చరికప్రతిపాదన

—బ్రిటన్ విముఖత

వాషింగ్టన్, సెప్టెంబరు 20:

భారత దేశంమీద దాడిచేస్తే, తగిన ఫలితాలను అనుభవించవలసివస్తుందని కిమ్యూనిస్టు చైనాను హెచ్చరిస్తూ బ్రిటన్, తదితర అగ్రరాజ్యాలు సమష్టి ప్రకటన చేయాలన్న సూచనను బ్రిటిష్ ప్రధాని విల్సన్ నిరాకరించారు

"ఏకపక్షంగా, వరసగా ఇచ్చే అనేక ప్రకటనల ఫలితం కమ్యూనిస్టు చైనాహెచ్చరిక అవుతుందని నేను అనుకొనను" అని కూడా బ్రిటిష్ ప్రధాని అన్నారు.

భారత్‌ను కమ్యూనిస్టు చైనా బెదిరిస్తున్నంతమాత్రాన, ఐక్యరాజ్యసమితిలో పెకింగుకు సభ్యత్వమివ్వాలన్న బ్రిటిష్ వైఖరిలో మార్పురాదని కూడా శ్రీ విల్సన్ స్పష్టం చేశారు.

భారత్‌కు దూరంగా వుండాలని కమ్యూనిస్టు చైనాను హెచ్చరిస్తూ, బ్రిటన్, అమెరికా, రష్యాలు సమష్టిగా ఒక హెచ్చరిక చేయాలని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఈ మూడు దేశాలకు సూచించినట్టు వాషింగ్టన్‌వార్త.

"చైనావారి శ్రీముఖం ప్రమాద భరితమైనదేగాని మేము దానివల్ల విపరీత భయాందోళన పొందటం లేదు" అని ఒక టెలివిజన్ ప్రసంగంలో బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ అన్నారు.

సమితి ద్వారానే పాకిస్తాన్ భారత్‌ల వైరం పరిష్కారం కావాలని మరోసారి శ్రీ విల్సన్ యీ సందర్భంలో అన్నారు. అయితే రష్యా కృషికి యితరత్రా జరిగే కృషికి స్వాగతం వుంటుంది. అంతమాత్రాన కామన్వెల్త్ సంఘం కృషిలాంటిది కావాలని అనుకోవడం లేదు." అని శ్రీ విల్సన్ పేర్కొన్నారు.

"శాస్త్రి, అయూబ్‌లకు శ్రీ కోసిగిన్ పంపిన ఆహ్వానాన్ని మండలి మన్నిస్తే మేము అదే మార్గంలో పోతాము. ఏది ఏమైనా మేము మాత్రం మండలి నిర్ణయాలకు బద్ధులమవుతాము." అని బ్రిటిష్ ప్రధాని స్పష్టం చేశారు.

చైనా ఎదుర్కొంటే ఏం చేయాలి అనేది అమెరికాతో చర్చించేగా భారత్‌కు ఆయుధాలను దిగుమతి చేయడం నిలిపి వేశామని, అలాగే పాకిస్తాన్‌కు వరసగా ఆయుధాలు అందజేశామని శ్రీ విల్సన్ ఈ సందర్భంలో పేర్కొన్నారు.

మండలి ఒక వేళ ఆయుధాలను పంపడం ఆపు చేయమని చెపితే తాము మానివేయడమే గాక, రష్యాను కూడా యీ విధంగా ఒత్తిడి చేస్తామని శ్రీ విల్సన్ అన్నారు.

"చైనా దాడి చేస్తే భారత్‌కు సహాయం చేస్తామనే వాగ్దానం ఏదైనా భారత్‌కు లోగడ చేసి వున్నారా? అన్న ప్రశ్నకు శ్రీ విల్సన్ 1962 చైనా దాడి సందర్భంలో ఆ విషయం స్పష్టంగా చేశామని "మేము చైనా దాడిని ఎదుర్కొనేందుకు భారత్‌కు సహాయం చేస్తామని" జవాబు చెప్పారు.

చైనా 'శ్రీముఖం' గడువు పొడిగింపు

అమెరికన్ వర్గాల వైఖరి

వాషింగ్టన్, సెప్టెంబర్ 19: చైనా శ్రీముఖం గడువు పొడగింపు వాషింగ్టన్‌లో మరీ అంత ఆశ్చర్య కరంగా రాలేదు. వారసు కొన్నట్లే చైనా కనీసం తొలదశలో భారత్‌కు రాజకీయంగాను మానసికంగానుఒత్తిడినికల్పించి ఆ సంక్షోభం మధ్య పాకిస్తాన్ భారత్‌ల వైరాన్ని సమసి పోకుండా చూడాలనే చైనా యత్నాన్ని యిది దృఢపర్చించిందని అధికార వర్గాలు అంటున్నాయి.

అమెరికా ఆయుధాల సరఫరా జోక్యం అవసరమయ్యేటంత మేర చైనా దాడి చేయదని యీసారి అది సిద్ధాంత టిబెట్ పరిధ్దుంకే పరిమిత దాడి చేయవచ్చునని కూడా వారను కుంటున్నారు.

'అవసరమైతే రష్యా సహాయంకోరుతాం'

మాస్కోలో కౌల్ వివరణ

మాస్కో, సెప్టెంబర్ 19: చైనా భారత్‌ను ఎదుర్కొన్నప్పుడు, భారత్ తన ప్రాదేశిక సమగ్రతను కాపాడుకొనేటందుకు గట్టిగా పోరాడి తీరుతుందని, యీ సందర్భంలో అవసరమైతే సోవియట్ యూనియన్ ఆదిగాగల తన మిత్రదేశాల సహాయం అభ్యర్థించగలదని , మాస్కోలోని భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ నేడు రష్యా ఉప విదేశాంగ మంత్రి శ్రీ కుజెంత్సోవ్‌తో జరిపిన చర్చలలో వివరించారు.

శ్రీ కుజెంత్సోవ్‌కు శ్రీ కౌల్, చైనా భారత్‌కు అంద జేసిన శ్రీముఖం లోని విషయాలను విపులీకరించారు.

కౌల్‌కు గ్రోమికో హామీ

అంతకు పూర్వం న్యూయార్క్‌కు బయలుదేరి వెళ్తూ ఉన్న శ్రీ గ్రోమికో శ్రీ కౌల్ తమకు తెలియజేసినవిషయం— భారత దేశం పాకిస్తాన్‌తో పోరాటాన్ని శాంతియుతంగా పరిష్కరించుకొనేటందుకు సిద్ధంగా ఉన్నది"— అన్నదాన్ని మండలి చర్చల సందర్భంలో జ్ఞాపకం ఉంచుకుంటామని హామీ యిచ్చారు. సోవియట్ విదేశాంగ మంత్రి సమితిపర్వసభ్య సమావేశంలో పాల్గొనే నిమిత్తం రష్యా ప్రాతినిధ్యాన్ని తీసుకుని న్యూయార్క్ వెళ్తున్నారు.

శ్రీ కౌల్ ఆయనకు ముఖ్యంగా, భారత్ పోరువిరమణకు అంగీకరించడాన్ని పాకిస్తాన్ తిరస్కరించడాన్ని శ్రీ గ్రోమికో దృష్టికి బాగా తెచ్చారు. శ్రీ గ్రోమికో సోవియట్ యూనియన్‌కు భారత్ పై సానుభూతి ఉన్నదని కాశ్మీర్ విషయంలో దాని వైఖరి ఎంత మాత్రమూమారలేదని శ్రీ కౌల్‌కు వివరించారని తెలుస్తోంది.

అదేవిషయాన్ని శ్రీ కుజెంత్సోవ్ కూడా పునరుద్ఘాటించారని తెలుస్తోంది.

బ్రిటిషు మంత్రి వాషింగ్టన్ పయనం

లండన్, సెప్టెంబర్ 20: కామన్వెల్త్ సత్సంబంధాలమంత్రి శ్రీ క్లైడ్విన్ హ్యూగ్సన్ వాషింగ్టన్‌కు బయలుదేరే ముందు చైనా శ్రీముఖం గడువు పొడిగింపు పై వ్యాఖ్యానం చేస్తూ "బహుశాపరిస్థితుల ఒత్తిడిని బట్టే అలా చేసి ఉండాలి" అన్నారు.

ఆయన వాషింగ్టన్ మీదుగా కామన్వెల్త్ ఆర్థికమంత్రుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం జమైకా వెళ్తారు. వాషింగ్టన్‌లో ఆ యన శ్రీ డీన్‌రస్క్‌తో ముఖ్యంగా చైనా శ్రీముఖం దుష్ఫ్రభావం ఇంగ్లాండు అమెరికాలు భారతకు పంపే ఆయుధాల పై విధించిన నిషేధాన్ని ఎత్తివేసే విషయమే మాట్లాడతారని బ్రిటిషు వర్గాలు చెపుతున్నారు.

మలేసియా సమర్థన

(4 వ పేజీ తరువాయి)

భారతు యుద్ధవిరమణకు తాముసిద్ధంగా వున్నామని భారత ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి, ఉథాంట్‌కు తెలియజేశారని, కాగా పాకిస్తాన్ షరతులను విధించినదని ఆయన చెప్పారు.

భద్రతామండలి సామర్థ్యానికి ప్రస్తుత పోరాటం ఒక పరీక్షవంటిదని ఆయన అన్నారు.

భారత పాకిస్తాన్ దేశాలతో తమ దేశానికి అత్యంత స్నేహపూర్వక సంబంధాలు ఉన్నందున ఏ దేశాన్ని తాము విమర్శించబోవటంలేదని మలేసియా ప్రతినిధి శ్రీ రమణి అన్నారు.

"భారత పాకిస్తాన్ దేశాలలో ఒకదానిపై మరొకటి చేసే ఆరోపణలను నేను తిరస్కరించను, అమోదించను .

సమితి ప్రధాన కార్యదర్శి సమర్పించిన నివేదికలు మనముందు ఉన్నాయి. అవి సిన్నర్ధ పాతంగాను అసలు విషయాలు తెలిపేవిగానూ ఉన్నాయి. ఆ నివేదికలనుబట్టి చూడగా ఆగస్టు 5వ తేదీన పాకిస్తాన్ అతిక్రమణదారులు భారత భూభాగాలలోనికి ప్రవేశించి ఆ తర్వాత రోజులో భారత స్థావరాలపై దాడిచేశారని తెలుస్తున్నది .

"ఇటువంటి సంఘటనలు జరిగిన సమ్మటనే సమితి ఇచ్చిన వాగ్దానం ప్రకారం తాము కాశ్మీర్ ప్రాంతంలో భారీ చేసిన స్థావరాలను తిరిగి ఆక్రమించుకొనేందుకు భారత దళాలు కాల్పుల విరమణ రేఖను దాటవలసి వచ్చింది .

జనరల్ నిమ్మో అయిన సహచరులు సమర్పించిన నివేదిక ప్రకారం పాక్ అతిక్రమణదారుల సంఖ్య 40 నుంచి 70కి అటుతర్వాత అతివేగంగా వెయ్యికి పెరిగింది. ఈ చర్యలు కేవలం ఆత్మరక్షణకే పాకిస్తాన్ చేసిందనుకోవటం సబబుగా కనిపించటంలేదు . "పాకిస్తాన్ జరిపిన ఇటువంటి చర్యలవలననే సెప్టెంబరు మొదటినాటికి పరిస్థితి పూర్తిగా చేయిదాటి పోయింది .

"భద్రతామండలి ఒక న్యాయస్థానం కాదు. అయితే తమకు నివేదించబడిన విషయాలనన్నింటిని మండలి దృష్టిలో పెట్టుకోవాలి. ఒకవిధంగా న్యాయస్థానంగా కూడా వ్యవహరించాలి .

"ఆసియాలో విప్లవం జరిగేందుకు అవసరమైన వాతావరణం సృష్టించటానికి ఇప్పుడు పూర్తిగా చర్యలు తీసుకొనబడినవి. ఈ చర్యలు ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు సైతం విస్తరించబడుతున్నవి .

"అతిక్రమణదారులను పంపారనే ఆరోపణకు పాకిస్తాన్ సూటిగా సమాధానం ఇవ్వకుండా దానిని అస్పష్టంగా తిరస్కరించి కాశ్మీరు ప్రజలకు స్వయం నిర్ణయ హక్కును కలుగజేయటానికి భారతదేశం తిరస్కరించిన విషయం పరిశీలించమని మండలిని కోరింది. 1948 నుండి పాక్ ఈ వాదనే కొనసాగించింది .

"మలేసియా ప్రతినిధిగా నేను పాక్ వాదనను అంగీకరించలేను. పాకిస్తాన్ ఆరోపణకు సరి అయిన సమయంలో తాను సమాధానం ఇవ్వగలనని భారతదేశం సమాధానం చెప్పింది" అని శ్రీ రమణి తమ ప్రసంగంలో అన్నారు.

చైనా ముప్పు: కొలంబో రాజ్యాలకు శాస్త్రి విజ్ఞప్తి

శ్రీలంక ప్రధానికి భారత ప్రధాని లేఖ

కొలంబో, సెప్టెంబరు 20

"ఇంటి శ్రీముఖంలో చైనా పేర్కొన్నట్టి 'మరి చిన్న విషయాల పై, పెద్ద యెత్తున యుద్ధానికి సన్నద్ధమై వస్తూవున్న చైనాను కొలంబో రాజ్యాలు తమ ఎలుకుబడి వినియోగించి అట్టి బలప్రయోగానికి పూనుకోకుండా నిరోధించే కృషి చేయాలి అని కోరుతూ భారత ప్రధాని శ్రీ శాస్త్రి కొలంబో రాజ్యాలకు లేఖలు వ్రాశారు.

శనివారంరాత్రి అత్యవసరంగా ప్రధాని శ్రీ శాస్త్రి, శ్రీలంక ప్రధానిసిరి వ్రాసిన 'సందేశలేఖ'ను శ్రీలంకలోని భారత హైకమిషనర్ ఆయనకు అందజేశారు.

1962 నాటి చైనా—భారత్ ఘర్షణలో అప్పటి ప్రధానమంత్రిణి శ్రీమతి సిరిమావో బండారనాయకే ఆధ్వర్యంలో శ్రీలంక కొలంబో రాజ్యాల సమావేశానికి పూనుకున్నది.

శ్రీలంక విదేశాంగ వ్యవహారాలమంత్రికి భారత ప్రభుత్వం, మొన్నటి చైనా శ్రీముఖానికి తాము పంపిన సమాధానంయొక్క వివరాలను, ఆ సంబంధంలో పార్లమెంటులో ప్రధాని శ్రీ శాస్త్రి చేసిన ప్రసంగాన్ని కూడా అందజేసింది.

ఇది యిలా వుండగా, చైనా భారత్‌పై తాను యిప్పుడు చేస్తున్న ఆరోపణల గురించి కొలంబో రాజ్యాలదేనా సమాచారం అంద చేసినదో లేదో తెలియడంలేదు.

శ్రీలంక ప్రధాని శ్రీ డడ్లీ సేనానాయకేకు భారత ప్రధాని అందజేసిన లేఖపై ఆయన అభిప్రాయం వెంటనే యేమీ తెలియకపోయినప్పటికి యిక్కడి పరిశీలకులుమాత్రం కొలంబో రాజ్యాలు యిప్పుడున్న పరిస్థితులలో సంయుక్తంగా ఏదేనా కృషిచేయగలరా ? అనే సందేహం వెలిబుచ్చుతున్నారు.

ఎందుకంటే, ఆరు కొంబో రాజ్యాలలోను ఒక్కటైన ఇండోనీసియా, పాకిస్తాన్, చైనాల 'పక్షపాతి' అయిపోయింది. అయితే యీ రాజ్యాలు వ్యక్తిగతహోదాలో వేర్వేరుగా ప్రయత్నాలు చేయడానికిగల అవకాశాలను పరిశీలకులు కాదనలేనట్లేదు. అట్టి అవకాశాలుండవచ్చును.

సమితి ద్వారా భారత్‌కు తగిన సహాయం

సమితి, సెప్టెంబరు 20: కమ్యూనిస్టు చైనా కనక భారీ ఎత్తున భారత్ మీద దాడి చేసినప్పుడు, అమెరికా గాని, మరొకరు గాని ముందుకు వచ్చి ఎదురు దెబ్బ తీయటం అనేది ఐక్యరాజ్య సమితి అధ్వర్యాన లేదా అలాంటి "రక్షణ కవచం" ద్వారా జరుగుతుందని సమితిలోని అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఇలా జరిగినప్పుడు సోవియట్ రష్యా రాజకీయంగా విడిగా ఉండడానికి వీలు కలుగుతుందని, చైనాను సమర్థించడం లేదా భారత్‌కు దూరం కావడం వగైరా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడకుండా చేయవచ్చునని భావిస్తున్నారు.

ఇందుకు సంబంధించిన సమాలోచనలు వివిధ రాజధానులలో జరుగుతున్నట్లు తూర్పు ఐరోపా రాజ్యాల దౌత్య వర్గాలద్వారా తెలుస్తున్నది.

సమితి సర్వసభ్య సమావేశాలు

మంగళవారం నుంచి ప్రారంభం

న్యూయార్క్, సెప్టెంబరు 19 :భారత—పాక్ పోరాటం, వియత్నాంలో సంఘర్షణలకు సంబంధించిన ఉద్రిక్త వాతావరణంలో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం మంగళవారం ప్రారంభం అవుతూవుంది. ఈ సంస్థ 20 సంవత్సరాల చరిత్రలోను ఈ సమావేశం అత్యంత ప్రధానమైనదిగా పరిగణిస్తున్నారు.

ఈ సమావేశంలో మొత్తం 105 చర్చనీయాంశాలు వున్నాయి. అయితే పైన ఉదహరించిన రెండు ప్రాంతాల యుద్ధాల సంగతి వీనిలోలేదుకాని చర్చల సందర్భంలో వీని ప్రస్తావన రావడం తథ్యమని భావిస్తున్నారు.

డిసెంబరు 21 వరకు దీని సమావేశాలు జరుగుతవి. అక్టోబరు 4 న పాప్ పాల్ ఈ సమావేశంలో ప్రసంగిస్తారు.

మెహతా మృతికి మొరార్జీ సంతాపం

వారణాసి, సెప్టెంబరు 20 : గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంత్‌రాయ్ మెహతా మృతివల్ల వ్యక్తిత్వం, సమర్థత, అనుభవం కలిగిన ఒక వ్యక్తిని దేశం కోల్పోయిందని, శ్రీ మొరార్జీ దేశాయ్ పేర్కొన్నారు.

రష్యాలో శాస్త్రి, అయూబ్ సమావేశం

సోవియట్ యూనియన్ భారత్ పాక్‌లకు సూచన

తాష్కంట్‌లో చర్చలకైరమ్మని కొసిగిన్ ఆహ్వానం

మాస్కో, సెప్టెంబర్ 20:

భారత్ - పాకిస్తాన్‌ల పోరాటాన్ని పరిష్కరించుకో నేటందుకు భారత ప్రధాని శ్రీ శాస్త్రి, పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌లు సోవియట్ యూనియన్‌లో కల్పుకొని చర్చలు జరపడం బాగుంటుందని. రష్యా ప్రధాని శ్రీ కోసిగిన్, ఈ రెండు దేశాల నాయకులకు వ్రాసిన 'లేఖ'లో సూచించారు

అమరమనుకుంటేను, ఆ రెండు దేశాలు అంగీకరిస్తేను యీ సమావేశంలో తాము కూడా పాల్గొంటామని రష్యా ప్రధాని ప్రతిపాదించారు. ఉభయ దేశాల నాయకుల సమావేశం కాదగు చోటును కూడా శ్రీ కొసిగిన్ సూచించారు.

ఉజ్బెక్కిస్తాన్ రాజధానిఅయిన తాష్కంట్‌లో భారత పాకిస్తాన్‌ల నాయకులు సమావేశం తగాదా పరిష్కరించుకోవాలని రష్యా సూచించింది. ఈ సిగరాన్ని శాస్త్రి అయూబ్‌లు యిరువురు ఇటీవలి తమ వేర్వేరు వక్తృతనందర్భంగా సందర్భించారు. అంతే కాదు. భారత ఉప ఖండంలో ఉజ్బెక్కిస్తాన్ తాష్కంట్‌లకు పురాతన సాంస్కృతిక సంబంధాలు కూడా ఉన్నాయి. ఇట్టి సన్నిహితత్వ మేగాక తాష్కంట్ భారత్‌కు దగ్గరగా కూడా ఉంది.

భారతదేశ రాష్ట్రాలైన జమ్మూ కాశ్మీర్‌లకు ఉజ్బెక్కిస్తాన్ 14 కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉన్నది. భారత రష్యాల సరిహద్దుల మధ్య ఒక చిన్న అష్ట నిస్తాన్ భూభాగపు ముక్క ఉన్నది. సాధారణంగా యీతాష్కంట్‌ను భారత్—రష్యాల మైత్రి కృషికి నెలవుగా పేర్కొంటూ ఉంటారు.

రష్యా యీ రెండు దేశాల మధ్య పరిష్కారం కుదిర్చి శాంతి సాధించడానికి తమ పలుకుబడి నినియోగించుగలమని యిదివరకే రెండు పర్యాయాలు భారత్‌కు తెలియజేసింది.

సెప్టెంబర్ 4 వ తారీఖు నాడు రష్యా రెండు దేశాలకు పంపినలేఖలో పై విషయం తొలిసారి ప్రతిపాదింపబడింది.

రష్యా, భారత్—పాకిస్తాన్‌ల వైరాన్ని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి చైనా యీ వైరాన్ని తన స్వార్థానికి వినియోగించుకోకుండా చూడాలని ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. భారత్ దురాక్రమణలో రష్యా 'కుమ్మక్కు' వున్నదనే ఆరోపణలో చైనా పరిస్థితులతోనాడాలేదం సోవియట్ యూనియన్‌కు యిష్టం లేదు. అందువేతనే 'తాష్కంట్‌లోనే గాక, భారత—పాక్ నాయకులకు సమ్మతమైన మరే స్థానంలోనైనా సమావేశం ఏర్పాటు చేస్తామని కూడా శ్రీ కొసిగిన్ తమ లేఖలో విశదం చేశారని అభిజ్ఞ వర్గాలు అంటున్నారు.

రష్యా చైనాల మధ్య విమర్శ-ప్రతి విమర్శలు

గత సోమవారం సోవియట్ యూనియన్ యించుమించు బాహాటంగానే చైనానుద్దేశించి "అగ్నిలో ఆజ్యం పోయ" వద్దని, స్వార్థ ప్రయోజనాల కోసం పాక్—భారత్‌ల వైరాన్ని రగులగొలిపి ఉద్రిక్త చేసే "ప్రకటనలు" చేసే హక్కు ఏ ప్రభుత్వానికీ లేదనీ తీవ్ర హెచ్చరిక చేసింది.

కాని శనివారం నాడు చైనా యిదే విమర్శను త్రిప్పి కొట్టి ప్రయత్నం చేసి నేరుగానే రష్యా పేరుపెట్టి, పాకిస్తాన్‌కు వ్యతిరేకంగాను, భారత దురాక్రమణకు తోడుగాను ఉంటున్నదని ఆరోపించింది. 'పెకింగ్ పీపిల్స్ డైలీ'లో వార్త రూపేణా యిది జరిగింది. "భారత పాక్‌ల వైరం అనే అగ్నిలో ఆజ్యం పోసేవారు ఎవరేనా ఉంటే వారు అమెరికన్ సామ్రాజ్య వాదులు. ఆ తర్వాత సోవియట్ నాయకులు" అని చైనా ఆరోపణ చేసింది.

సోవియట్ యూనియన్‌లోని భారత, పాకిస్తాన్ రాయబార కార్యాలయాలు నేడు సోవియట్ ప్రతిపాదనకు సమాధానాలు తమ తమ రాజధానుల నుండి వస్తేగాని ఎట్టివ్యాఖ్యానాలు చేయలేమని అన్నారు.

"సమితిని ఉపేక్షించడం కాదు"

పోతే రష్యా చేస్తున్న యీ కృషి అంతా సమితి ప్రయత్నాలను ఉపేక్షించడమో లేదా వాటిని కాదని వేరే యత్నం సాగించడమో కాదని, అభిజ్ఞ వర్గాలు చెపుతున్నారు. రష్యా తను పలుకుబడిని వినియోగిస్తానని లోగడ చేసిన ప్రతిపాదనకు ఇది విశదీకరణం మాత్రమే.

పైన పేర్కొన్న 'పలుకుబడి' అనేదాన్ని ఏ విధంగా కార్యరూపంలో పెట్టుతారో వివరించమంటూ భారత్ కోరిందని కూడా వారు పేర్కొన్నారు.

అన్నింటికన్నా ముఖ్యాంశమేమిటంటే తాజాగా రష్యా పంపించిన యీ ప్రతిపాదనకు ఒక సమయ సూచన చేయటం కాని, కాల పరిమితిని పేర్కొనడం కాని జరగలేదు.

—:o:—

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 : భారత—పాక్‌ల వైరం చైనా చాలాదూరంపచ్చి జోక్యం చేసుకుంటున్నదని దీనివల్ల పరిణామాలు చాలా తీవ్రంగా వుంటాయని టెల్ గ్రేడ్‌పత్రిక 'బోర్బా' వ్రాసింది.

ఇండోనీసియా పాకిస్తాన్‌కు వాలంటీర్లను పంపుతామని ప్రకటించి, తన అంతర్జాతీయ ప్రతిష్టనే పాడుచేసుకున్నదని,ఆఫ్రికా, ఆసియాల పునర్నిర్మాణానికి యీ యత్నం విఘాతమని గూడా ఆ పత్రిక హెచ్చరించింది.

గుజరాత్ ముఖ్యమంత్రి

(1 వ పేజీ తరువాయి)

ఉన్నారని కూడా అధికారులు చెప్పారు.

ఆ ఎనిమిది మందిలో శ్రీ మెహతా, ఆయన సతీమణి, ఒక స్థానిక పత్రికావిలేఖరి, ఒక భద్రతా అధికారి, ముగ్గురు విమాన సిబ్బంది, ముఖ్యమంత్రి పర్సనల్ అసిస్టెంటు ఉన్నారు. ఎనిమిది మంది అక్కడి అక్కడే మరణించారు.

కొందరి దేహాలు, బాగా నల్లగా మాడిపోయినవని తెలుస్తున్నది.

బొంబాయినుంచి అంతకు ముందే పట్టిన రెండు ఇంజన్లగల ఈ విమానం, గుజరాత్ ముఖ్యమంత్రిని, ఆయన బృందాన్ని తీసుకుని అహమ్మదాబాద్ విమానాశ్రయం నుంచి మధ్యాహ్నం రెండింటాపుకు బయలుదేరింది. ద్వారక, జామ్ నగర్‌లలో కొద్ది రోజుల క్రిందట జరిగిన పాకిదాడు ఆ పల్ల కలిగిన నష్టాన్ని పరిశీలించటానికి శ్రీ మెహతా బయలు దేరిన ఈ విమానం, దారిలో మితాపూర్ వెళ వలసి వుంది.

మితాపూర్‌కు 3.30 గంటలకు చేరవలసిన ఆ విమానం, అనుకున్న ప్రకారం రాకపోవటంతో విచారణ జరుగగా విమానం కచ్ జిల్లాలోని నాలియా వద్ద సాయంత్రం 4.30 గంటల ప్రాంతాన కూల్చి వేయబడినట్లు తెలియవచ్చింది.

విమానం కూల్చివేయబడినట్లు నిన్నరాత్రి తొలి సమాచారం అందగానే, ఇక్కడి అధికారులు, భుజలో ఉన్న కలెక్టర్‌కు, డి. ఎస్. పి. కి ప్రమాదం జరిగిన స్థలాన్ని సందర్శించవలసిందిగా ఆదేశాలిచ్చారు.

ఈ అధికారులు పంపిన నివేదికలు అధారంగానే, నేటి

కిలో బియ్యం రు. 1-75 వరకు అమ్ముతున్న పుంగనూరు తాలూకా

చౌకధాన్యం డిపోలకై కరువు వసులకై అధికుల ఆక్రందన

పుంగనూరు, ఆగస్టు 31

చిత్తూరు జిల్లా, పుంగనూరు తాలూకాలో కిలో బియ్యం (మధ్యకవి) రు. 1-30 నుంచి, నుంచివిస్యం రు. 1-75 వరకు బ్లాక్ మార్కెట్ ధరకు అమ్ముతున్నారు. అయినా అధికారులు కిమ్మనకున్నారు.

పుంగనూరు తాలూకా జీవనోపాధులకు లేటి సౌకర్యములు లేని ప్రదేశం. ఈ లేదు తీవ్రమైనదానికి గురియగునుయున్నదు తీవ్రస్థాయికి చెందుతున్నది.

ఈ తాలూకా తరచు తీవ్రక్షామమునకు గురియగుటకు మరో కారణం ఈ ప్రాంతం మైసూరు ప్రాంతపు సరిహద్దుకు అతి సమీపంలో యుండుట. ఆహారధాన్యములు ఇ. ప్రాంతములో ఎప్పుడూ కొరతగనే వుంటున్నాయి. తోడగ ప్రభుత్వము వారు వేయి మూటలకు పైగా బ్లాక్ మార్కెట్టు నిమ్మము వర్తకులు పత్రికా ప్రకటనలు చేశారు. కాని అది ఎప్పుడో ఎవరికి తెలియలేదు.

మార్కెట్టులోని విక్రయ దుకాణాలకు బియ్యం సప్లయి చేసే హోల్‌సేల్ డీలర్లు ఎక్కువ ధరకు బియ్యము అమ్ముతూ విక్రయదుకాణములకు యిస్తున్నట్టు కూడా వదంతులు ఉన్నాయి. మార్కెట్టులో బియ్యం మరుక రకం సేరు 1 కి రు.1.30పై. మోటరకం సర్వ రకం రు. 1.50పై. మేలురకం రు. 1-75పై కూడా అమ్ముతున్నారు. రాగులు 1 సేరు 1 రూపాయకు. ప్రతిచీట ధర పెరిగి ప్రజలు కొనలేక వట్టు వస్తులతో మారుచున్నారు.

ప్రతియేటా ఆగస్టు నెలలో ప్రైవరుల కడుపు తీసుకొనే రైతులకు తాళేయేమ మక్కికై మధనకలగటుగుగా ఏర్పడింది. కొందరు పేదరైతులు బావులకిక్రింద వరిపైరు సాగుచేయుటకు దున్నినాలేకాని చాలభాగం తరిమెయుటకు వీలుకుగానే వున్నాయి. ఏదెవుకూ ఏకుటకూ పేద రాలేదనే చెప్పారి, అరకొర వర్షాలతో యిప్పుడిప్పుడే రైతులు కొందరు విత్తనాలు ఎత్తుకోచున్నారు.

రైతులలో కొందరికి ఎద్దులుండే భూమి లేదు. ఇండిపుంటే ఎద్దులులేవు. విత్తనాలకు డబ్బులేదు. వేరుశెగ మూట ఒకటికి రూ. 30 ల నుండి రూ. 33 ల వరకు కొని విత్తనాలు వేయాల్సి వచ్చింది. కాని ప్రస్తుత వర్షాభావం నాడా యిబ్బందులు పెడుతున్నది.

ఏదో చెరువులనిండి నకాల వర్షాలయితే 12 నెలలో 3 నెలలకు వ్యవసాయ పనులు కూలీలకు వుంటాయి. ఆ తర్వాత [illegible] కొందరు కష్టాలకు కొందరికి [illegible] మిగత పాలిన 9 నెలల [illegible] కూలీలు పనులు చూసుకుంటారు. కూలీలకు 10 శాతం చెరువు పనులు. ధాన్యపు పనులు కంట్రాక్టర్లవద్ద జేసేవారు. ఈ పనులు కూడా భారంగా జరిగేవారు.

కనుక ప్రభుత్వ అధికారులు క్రింది చర్యలు తీసుకొనాలి:

1. తాలూకా రైతాంగమును ఎద్దులు, బండ్లు, మొదలగు వ్యవసాయము అవసరాలకు అప్పులు సబ్సిడీలు పిలిగియివ్వాలి.

2. కూలీలకు వెంటనే పనులు కల్పించి కార్యరంగ తాలూకా కేంద్రములో కనీసం 600 మంది కూలీలకు పనులు జరిగేలాగున పెద్దన వర్షిక పనులు ప్రారంభించాలి.

3. కొనేవారందరికి బియ్యం దొరికేలాగున చూడవలెను ప్రారంభించాలి.

4. మైసూరు ప్రాంతమునకు చేర వేసే మీకటి బజారు బియ్యపు వ్యాపారులనుపట్టి కఠినంగా శిక్షించాలి.

5. ధరలను తగ్గించాలి.

హైదరాబాద్ నుండి సూజీపీడుకు ఆర్. టి. సి. బస్సు

హనుమాన్ జంక్షన్, ఆగస్టు 31

సూజీపీడు నుండి హనుమాన్ జంక్షన్ మధ్యనలల మీదుగా నేరుగా ఆర్.టి.సి. బస్సు సర్వీసు ప్రారంభించ దలుచుకుంటుంది. ఇదివరకు ఆర్.టి.సి. వారు సత్వర చర్యలు తీసుకుంటున్నారు. ఈ సర్వీసుకూడా ఆసక్తికలుగానే ప్రారంభంగాలదు.

1960 నాటికి ఆహారసమస్యతో దక్కనదేశం ఉండేదన్నారు. కాని 1962లో అన్నారు. కాదు కాదు 1964 లో తప్పక పరిస్థితి దక్కనదేస్తాయని చెప్పారు. కాని 1965 లో కూడా దాటనలేదు. నాల్గవ ప్రణాళిక అంతానికి కూడా ఆహారసమస్యతో దక్కనదనని కేంద్ర ఆహార శాఖామంత్రి తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రకటన యింతకాలం వేసిన ఉదాహరణ అక్కర్లేదు.

దుష్పరిణామాలకు భూమి దివ్యాలని, చేపలకు బంజరుభూములను పంచి పెట్టాలని, అనేకం ఆహార సమస్యా పరిష్కారానికి ప్రయత్నించాలని ఒక కాంగ్రెసు సభ్యుడు పార్లమెంటులో మరొకసారి చెప్పాడు. అటువైపునుండి ఆతీయ ఆహార విధానమూ ఒక దానిని పరిష్కరిస్తూనే దోషరహిత, ఈ పనులుచేసు కుంటూ వున్నంతకాలం ఎన్ని ప్రణాళికలు పోయినా. ఎన్నిసార్లు చర్చించినా ఆహార సమస్య పరిష్కారం కానేకాదు. ప్రజలు క్షోభపడక తప్పదు. ఆహార్యత అంతా ప్రభుత్వంపైనే వుంటుంది."

యిప్పటికీ చెప్పినట్టు ముక్కుసూటి వాక్కుగా. వీరులెంచిన కారణాలకోటి సమాధానాలు చెప్పారు. అని విందుర్నట్టుగా విజయమేనని నమ్మలనిపించేటంత నైపుణ్యంగా చెబుతారు, కాని వచ్చినమార్గములతో తనసమస్యకి స్థిరంకాదన్నదాన్ని అంతర్భరగా గుర్తిస్తే అంత వారికే మంచిది. ముఖ్యమంత్రుల సవరణాతీయ ఆహార విధానమూ ఒక దానిని వ్యాపారస్తులు కిప్పిరాడు. మరి ఈరాను పోయినవి. రైతాంగమంతా తమ్మాంతులతో నిండియుంది".

"కడపజిల్లాలోగల చెరువులు, మంచులోను ఒక్క దానికి నీరులేదు. జిల్లాలో ప్రవహించు పెన్నా, కుముద, పాపఘ్ని, చిత్రావతి నదులు యింతవరకుబట్టి పారైనా ప్రవహించలేదు. యిప్రవహించియుంటే కొన్నిచెరువులకైనా నీరు లభ్యమై యుండేది. ఈ నదులపై ఆధారపడిన కె. సి. కెనాల్‌కాలి తగినంత నీరు కూడా లేదు. నాట్లువేసి తర్వాత కూడా యిదే పరిస్థితి కొనసాగితే రైతులు దొంగ మూతమే కోసుకోవలసి వుంటుంది యిదాపులు నీరులేక ఎండిపోయినవి. పులివెందుల తాలూకాలో దాపులపై ఆధారపడి నీరు. ద్రాక్ష చెట్లను వేశారు. పెద్దపరం రాయితా పోలే లక్షలాది రూపాయలు రైతులకు నష్టం వచ్చే ప్రమాదం ఏర్పడింది."

"కనపజిల్లాలో నుదుపించి గుండికోట రోగపేట ప్రాజెక్టుల ప్రారంభమైనవి. ఈ ప్రాజెక్టు పనులను వెంటనే ప్రారంభించాలని కోరుచున్నాను. వ్యవసాయ కార్మికులను ఇందుకల్ల పనులుకూడా లభ్యంకావాలంటే. దాపులను కోటుచేయుటకు అవకాశమైన కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలి. దాపులుగల ప్రతిగ్రామానికి విద్యుత్తును వెంటనే సరఫరా చేయాలి. నల్లవల్లెలా దాపులపైనున్న పెద్ది ఆహార ధాన్యాలను ప్రజలు కటకట పడకుండా ఆదుకోవాలి.

తిరిగి నవంబరు నెలలో కాకినాడలో సమావేశమైనపుడు ఆహారసమస్యపై తీవ్రమైన చర్చ జరుగుతుందనుటకు అనుమానమే అన్ని మార్గాలను అన్వేషించాలని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి, హెచ్చరిక చేస్తూ విరమిస్తున్నాను.

(ఇటీవల కాకినాడలోజరిగిన సమావేశం)

కరువు ప్రాంతంగా చీపురుపల్లి తాలూకా

మంత్రి శ్రీ అప్పారావుగారికి తాలూకా రైతు, యువజన సంఘాల మెమోరాండం

చీపురుపల్లి, ఆగస్టు 31

శ్రీకాకుళం జిల్లా చీపురుపల్లి తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించి, ఆహార ధాన్యాల ఎగుమతులను ఆపాలని మంత్రి శ్రీ అప్పారావుగారికి తాలూకా రైతు సంఘం, తాలూకా యువజన సంఘం. మరికొందరు పంచాయతీల అధ్యక్షులుకలిసి, ఒక మెమొరాండం సమర్పించారు.

ముఖ్య నగరం. సాంస్కృతిక కాలాల మంత్రి శ్రీ యు. ఆర్. అప్పారావుగారు శ్రీకాకుళంజిల్లా చీపురుపల్లి తాలూకా కరువు నివారిణిని తెలుసుకొనుటకు 25 న తాలూకాలో పర్యటన జరిపినారు.

ఆనందర్యంలో ఆలజ.గ్రిగాదానికి మంత్రి పచ్చినపుడు అవకు, తాలూకా రైతుసంఘం తరపున,తాలూకా యువజన సంఘం తరపున మరికొన్ని గ్రామ పంచాయతీల అధ్యక్షుల తరపున ఒక మెమొరాండము యివ్వబడింది.

అందులో యిలా వుంది.

1. చీపురుపల్లి తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి.

2. పంటలు నష్టపోయిన ప్రాంతాలలో మెట్టు పల్లపులపై కూడా వెంటనే లెక్కించి పరిహారం తీసుకు యెయుటకు ప్రయత్నించాలి.

3. మైనరు యిరిగేషనులు, రహదారులు మొదలగు శ్రమదానపనులు చేపట్టుట ద్వారా కార్మికులకు పూర్తి పనికల్పించాలి.

4. 500 జనాభా కల్గిన ప్రతి గ్రామంలోనూ వారం రోజులు నెలకొల్పాలి.

5. ధరలను అదుపులో పెట్టి నిత్య జీవితావసర వస్తువులను వారం డిపోల ద్వారా సరఫరా చేయాలి.

6. ఆసరా నిర్వాణ తగ్గించి పూర్తి శ్రీకాకుళం జిల్లానుండి విశాఖ జిల్లాకు ఆహార ధాన్యాల రవాణాను బంద్ చేయాలి.

ఇదే విధముగా చీపురుపల్లి సమీప తరపున కూడా ఒక మెమొరాండమును సమర్పించారు. మంత్రి చీపురుపల్లినుండి శ్రీకాకుళం పోయే లోపలపొడుగునా ప్రజలు ఆపి తరుపున గ్రామాల కరువు పరిస్థితులను వివరించారు. (సి. వి.)

కర్నూలు జిల్లాలో అమితంగా పెరిగిన ఎరువుల ధరలు

ప్రొక్యూరుమెంటునాటి ఉత్సాహంఎరువులసప్లైలో అధికారులు చూపనందులకు రైతుల విమర్శ

వీరాపెడ్డిపల్లి, ఆగస్టు 31

కర్నూలుజిల్లా, అళ్లగడ్డ, నంద్యాల, కోయిలకుంట్ల తాలూకాలలో ఎరువులధరలు దారుణంగా పెరిగాయి. అధికారులు ప్రొక్యూర్‌మెంటు పూనిన ఉత్సాహాన్ని ఎరువుల సప్లయిలో కనబరచటం లేదు. దీనివి రైతులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

ఆసూ ఎరువులు బూర్, బార్టై. ఆగస్టు నెలలో ఏవి ధరలలో వున్నవి ఈ క్రింది పట్టికలో తెలుపబడింది.

సూపర్ రు 27; రు 31; రు 15; అమ్మోనియా సల్ఫేట్ రు 34; రు 37; రు 41. యూరియా రు 43; రు 44; రు 52; నల్లేట్ రు 51; రు 65; రు 78

వీరేకాకుండా వ్యాపారస్తులు, రైతుల్ని కలు యిష్టమువచ్చినట్లు దోచుకుంటున్నారు ప్రభుత్వానికి.

అధికారులుగాని వారి మీద దయచూపక దర్శకులు తీసుకొనక పోవటం వలన ప్రాంతపు రైతులకు తీవ్రనష్టాన్ని కల్గిస్తున్నది. ఎందుకంటే ప్రొక్యూరుమెంటు కరి. మిర్చిను, వ్యాపారస్తులను ప్రభుత్వాధికారులు గ్రామాల వెంట తీసుకువచ్చి 25 రూపాయలకే కొన్ని వేల బస్తాల దాన్యాన్ని వ్యాపారస్తుల కిప్పించారు. మరి ఈరాను వ్యాపారస్తులు నుండి సక్రమమైన లాభాలలో రైతులకు ఎరువులను యిప్పించటానికి మెమొరాండం కృషి చేయటం చేశో. నా రిన్నట్టు గ్రామాంతరాలున్నారు. అనువలనే కాంగ్రెసు, కాంగ్రెసు ముఖ్యకార్యాలు పట్టుకున్న ఆశేష రైతాంగం తరపున దాని విధానాలను తీవ్రంగా దుష్కృషము తున్నారు. ఇది రైతులు కెందుకున్న చైతన్యానికి నిదర్శనం

అల్లగడ్డ నంద్యాల, కోయిలకుంట్ల తాలూకాలలో 75 వేల ఎకరాలలో, యిప్పుడు 30 వేల ఎకరాలలో మాత్రం నాట్లు పూర్తయినాయి. ఇంకా 45 వేల ఎకరాలలో నాట్లు వేయవలసి వుంటుంగ. రహదారుల ఎదుట రకరకు విపరీతంగా పెరిగి, రైతులు తీవ్రాలోచనకు గురౌతున్నారు. పేద, మధ్య తరగతి రైతులు వారా నుండి అసలు బూ సంవత్సరం నాట్లు వేసుకుంటారో, లేక దూమ్ము తీసుకు పెట్టుబడులతో చెప్పుట కష్టం.

పనివారిపై మాచర్ల సిమెంట్ ఫ్యాక్టరీ యజమానుల కక్ష

కార్మికశాఖ మూడా నిర్లిప్తంగా వున్నందున తీవ్రచర్యలకు దర్శకుడు యూనియన్ యోచన

మాచర్ల, ఆగస్టు 31

గుంటూరుజిల్లా మాచర్ల రామకృష్ణా సిమెంటుఫ్యాక్టరీ యజమానులు యూనియన్ నలకలను లెక్కచేయకుండా పనివారిపై ఆక్రమంగా తీసుకొంటున్న నిర్బంధాలు, తొలగింపులు, కార్యకలాపాలు తీవ్ర చర్యలకు యోచింప జేస్తున్నాయి. పైగా ఈలాంటి చర్యలవల్ల కార్మికశాఖ అధికారులు నిర్లిప్తంగా ఉంటున్నారు.

ఈ సమస్యపై యూనియన్ కార్యదర్శి శ్రీ ఎం. అప్పిరెడ్డిగారిలా ప్రకటిస్తున్నారు.

"మాచర్ల రామకృష్ణా సిమెంటు ఫ్యాక్టరీని 1958 మాచర్లలో స్థాపించారు. రోజుకు 1000టన్నుల సిమెంటును ఉత్పత్తి చేయాలనే ఉద్దేశముతో కంపెనీవారనుండే ఇప్పటి పని చేయు కార్మికులకు ఉద్యోగములు వ్యవసాయం చేయు విషయములోను తక్కువ జీతాలోను, ఇంచుమించుగా, సర్వీసులు కార్మికులను వెళ్ళగొట్టుట, కొత్తవారినిత్రిప్పి పనులలో ఎక్కువకాలము పెట్టుకొనుట సర్వసాధారణమైపోయింది, మంచి పనివారికి జీతాలు తక్కువగా ఇచ్చుచున్నాడు, పై కారణాలన్నింటి దృష్ట్యా కార్మికులను అనేక మార్పులు కోరుట లకు ఎక్కువ. సమ్మెనోటీసులిచ్చుటకుసిద్ధమవుతున్నది. ఫ్యాక్టరీ స్థాపించి 9 ఏండ్లు అయినప్పటికి ఇంతవరకు కార్మికులకు దోనసులేదు. పండగ మంచి పప్పునెలు కాలేదు. పేకబోర్డుపేకనాలు యిచ్చుటలేదు 1961 నుండి పై విషయాలపై ప్రభుత్వానికి కార్మికశాఖకు అనేక మెమొరాండములు పెట్టుకొనడినవి, ప్రభుత్వం నత్తనడకల కాలక్షేపము జరుగుచున్నదే గాని సరిష్కార ప్రయత్నము చేయుటలేదు.

ప్రభుత్వము ఈ అలసుమాదుగాని మేనేజిమెంటువారు యూనియన్‌ను నామమాత్రం లేకుండా చేయు ఉద్దేశముతో యూనియన్ కార్యకర్తలను ఆక్రమంగా డిస్మిస్ చేయుచున్నారు. సంవత్సరాల గడిచిన కోర్టులలో కేసులు విచారణకు వచ్చుటలేదు. ఈమధ్య నాలుగు మాసములలోనే 8 మంది డిస్మిస్ చేసారు. క్యాజువల్ కార్మికులైతే లెక్కలేదు.

ఫ్యాక్టరీ యాజమాన్యం దూర్పు అడుగు జరపనందే విషయము గూడ వారు లెక్కచేయక ఓవర్ టైమును చేయించుచూరు. చేయలేమన్న వారిపై క్రమశిక్షణా పేరుతో వర్నింగ్‌షీట్లు, డిస్మిస్‌లు చేయుచున్నారు. ఓవర్ టైమ్ చేయలేనన్న మేకేనిమిటు అక్రమ దర్యాలను కార్మికులలో అసంతృప్తి విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా కార్మికులే శ్రీప్రవర్యలకు దిగుటకు సిద్ధమౌతున్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టువిద్యుత్ దృష్ట్యా ప్రజా సౌకర్యం దృష్ట్యా ఈ ఫ్యాక్టరీలో సిమెంటు ఉత్పత్తి జెప్పుటకుండా. కార్మికులకు అన్యాయం జరగకుండా, ఫ్యాక్టరీ యాజమాన్యం, పేకబోర్డు పేకనాలు రవితర నిరాకరణ కర్మాగారపు పనులు కరిగించారనిన అవసరము ప్రభుత్వము పై, కార్మిక శాఖపై ఎంతైనా ఉన్నది. కాన ప్రభుత్వము వెంటనే జోక్యము చేసి కాని కార్మికుల న్యాయమైన ఈ దిగువ కనీస కోర్కెలను మేనేజిమెంటుచే అమలు జరిపించ వలసినదిగా విజ్ఞప్తి చేయుచున్నాము.

1. అక్రమంగా డిస్మిస్ చేసిన వారి సర్వీసును క్యాజువల్ లేబరుపై తీసుకొన్న డిస్మిస్ సస్పెన్షన్ తర్యలను రద్దుచేసి పనులలో పెట్టుకోవాలి.

2. పీసుయత్నా పుస్తు కంట్రాక్టు లేబరును 150 మందిని తొలగించి కొత్తవారిని ఎక్కిస్తారు. ఇది అక్రమము. కాని సీనియర్ కార్మికులను మొదటి పనులలో పెట్టుకోవాలి.

3. మేనేజిమెంటు కార్మికుల సర్వీసులు బ్రేక్ చేయు ఉద్దేశముతో పనులు ఆపి సర్వీసు ఆపి సస్పెండ్ చేయుచున్నది. మేనేజిమెంటు ఉద్దేశపూర్వకముగా చేయుచున్నది కాన కన్‌ట్రాక్టు కార్మికులకు క్యాజువల్ కార్మికులను 1964 జనవరినుండి కండిషనల్ సర్వీసు ఇచ్చి ప్రావిడెంటుఫండు వర్తింప చేయాలి.

4. రెండవ వేజ్‌బోర్డు నిర్ణయించిన అత్యాధిక దర్యం రు 5.40 పై పని సరి 1963 జనవరినుండి కట్టి యివ్వాలి.

5. పక్షవాతంతో సీనియర్ కార్మికులకు లీవ్ సరెండర్ జీతములు కట్టివ్వాలి.

6. ఈ ఫ్యాక్టరీలో 51 మంది వెల్డింగ్ కార్మికులను ఇంజనీరను డిజిగ్నేషను యివ్వక అనేక పనులు చేయించుచున్నారు. వారికి డిజిగ్నేషను యిచ్చి, డిజిగేషను తగిన పనులను మాత్రమే చేయించాలి.

7. కార్మికులకు కట్టిన సుమారు 81 గదులు 2 సం. క్రితం తగలబడి పోయినవి. అందువల్ల ఆ కార్మికులు గత రెండు సంవత్సరాలనుండి ఇంటి బాడుగకు చాలా అగచాట్లకు గురిఅగుచున్నారు. కాని వెంటనే 100 ఇండ్లు అయినా కార్మికులకు కట్టించి పక్షపాతం లేకుండా సక్రమంగా యివ్వాలి.

8. ప్రభుత్వము కనీస దినపు ఆర్డినెన్సు ప్రకటించి యున్నది. దీని ప్రకారం 1962 నుండి రావలసిన బోనసును కార్మికులకు వెంటనే చెల్లించాలి.

9. రైల్వే వ్యాగన్సు లోడింగ్, అన్‌లోడింగ్ పనులకన్న మిగతా అన్నిపనులలో కార్మికులకు కరిగించారనిన అవసరము ప్రభుత్వము పై.

రేడియో

గురువారం, సెప్టెంబరు 2
శక 1887 ★ భాద్రపద 11

విజయవాడ

357.1 మీ 840 కిలోసై.)

ఉదయం 6-30 సుప్రభాతం - ప్రసార విశేషాలు 6-40 అం.వా: 6-45 భక్తిరంజని. వంశపారంపర్య కీర్తనలు: 6-55 సూ కీముక్తావళి 7-00 తె.వా: 7-15 ప్రాంతీయ: 7-30 సంగీత శిక్షణ: 7-45 టి. ఆర్. సుబ్రహ్మణ్యం: 8-0 అం.వా: 8-15 హి .వా: 8-30 హెచ్. రామచంద్రరావు - వేణువు: 8-00 సమాప్తి.

మధ్యాహ్నం 11-45 మా॥ పాఠశాలలకు: 12-05 లలిత సంగీతం: 12-15 వార్తలు - వ్యాఖ్యలు: 12-30 కార్మికులకు - హైదరాబాదు: 1-00 వేణువు: 1-30 వాద్య సంగీతం: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 సమాప్తి.

సాయంత్రం 5-30 స్థానిక ప్రసారములు: 5-35 గ్రామీణ శ్రీల కార్యక్రమం: 6-00 వాద్యవిశేషము: 6-15 ప్రాం. వా: 6-25 ప్రస్తుతాంశం: 6-40 వ్యవసాయికవిషయాలు: 7-00 తె. వా: 7-15 విశేషాలు - పరదా - వాతావరణం: 7-30 ఏ. టి. రిలే: 7-45 వంతెంపబడును: 8-30 రేడియో న్యూస్ రీల్: 8-45 చిరామరంగీతం: 8-50 ఈరోజు పార్లమెంటు: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 అం. వా: 9-30 'ఆనీస్ స్టోరీ' - రూపకం - తెలుగు: 10-00 గ. గూడూరి హంగల్, జనవరాజ్ రాజకుడు: 10-30 అం. వా: 10-35 వాతావరణ సూచన.

ప్రసార సమాప్తి - జనగణమన.

హైదరాబాద్ - ఎ

405.4 మీ 740 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాతం - కార్యక్రమ వివరణ: 6-40 అం. వా: 6-45 భక్తిరంజని. వి. రిలే: 6-55 సూక్తి ముక్తావళి: 7-00 తె. వా: 7-15 మి. రిలే: 7-30 పి. చెల్పు: 7-45 సంగీత శిక్షణ: 8-00 అం. వా: 8-15 హిం. వా: 8-30 మ. వేణు: 9-00 ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 11-45 వి. రిలే: 12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికులకు - రేడియో గోష్ఠి: 1-00 శ్రీలకు - ఇద్దరు: 1-30 చిత్రపట్ సే: 1-50 తె. వా. 2-00 సుగం సంగీత్: 2-10 ఉ. వా: 2-20 నిస్సార్ హుసేన్ ఖాన్: 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రసారములు: 5-35 గ్రామీణ శ్రీల కార్యక్రమం: 6-00 వాద్యవిశేషము: 6-15 ప్రాం. వా: 6-25 ప్రస్తుతాంశం: 6-40 వ్యవసాయికవిషయాలు: 7-00 తె. వా: 7-15 విశేషాలు - పరదా - వాతావరణం: 7-30 ఏ. టి. రిలే: 7-45 ప్రసంగము: 8-30 రేడియో న్యూస్ రీల్: 8-45 చిరామరంగీతం: 8-50 ఈరోజు పార్లమెంటు: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 అం. వా: 9-30 'ఆనీస్ స్టోరీ' - రూపకం - తెలుగు: 10-0 సంగీతామృతం: 10-30 అం. వా: 10-35 వాతావరణ సూచన, సమాప్తి. జనగణమన.

హైదరాబాద్ - బి

కడప

385.5 మీ (1130 కిలోసై,

విశాఖపట్నం

422.6 మీ (980 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హైదరాబాదు ఎ. వలె: 7-45 సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై.
6-00 హై. ఎ. వలె: 9-00 సమాప్తి.

420.2 మీ (7140 కిలోసై,
(హైదరాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 11-45 హై. ఎ. వలె: 12-05 ప్రసార సమాప్తి.

12-30 హై. ఎ. వలె: 1-00 పి. చెల్పు: 1-30 హై. ఎ. వలె: 2-10 పి. చెల్పు: 2-30 ప్రసార సమాప్తి.

60.12మీ (4990 కిలోసై)

సాయంత్రం: 5-30 హై. ఎ. వలె: 7-00 తె. వా: 7-15 హై. ఎ. వలె: 8-30 వేణువు: 8-00 హై. ఎ. వలె: 9-15 అంగం: 9-3 హై. ఎ. వలె: 10-00 వేణువు: 10-30 హై. ఎ. వలె: 10-30 వాతావరణ సూచన.

ప్రసార సమాప్తి - జనగణమన.

మద్రాస్ - బి

211.3 మీ 1420 కిలోసై.)

ఉదయం: 6-30 మంగళ గానం: 6-40 అం. వా: 7-00 తె. వా: 7-15 సంగీతమంజరి. 7-30 వయోలిన్: 8-00 అం. వా: 8-10 ప్రసార సమాప్తి.

(211.3 మీ 1420 కిలోసై)

మధ్యాహ్నం: 12-30 పాఠశాలలకు: 1-00 శ్రీల కార్యక్రమం: 1-30 అం. వా: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 మధురగీతం: 2-10 ప్రసార సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)
5-30నుండి6-35వరకు40.98 మీ.పై గూడా.)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం: 6-00 అం. వా: 6-05 మ. ఎ. వలె: 6-20 వాతావరణ సూచన. స్థానిక ప్రసారములు. వాణిజ్య వార్తలు: కార్యక్రమ వివరణ: 6-35 వయోలిన్: 7-0 తె.వా: 7-15 వాద్యసంగీతం: 7-30 గీతమాలిక: 8-00 అ గ్ల ప్రసంగం: 8-30 రేడియో న్యూస్ రీల్: 8-45 చిరామ సంగీతం: 8-50 ఈరోజు పార్లమెంటు: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 అంగం: 9-30 'ఆనీస్ స్టోరీ' రూపకం - తెలుగు: 10-0 సంగీతామృతం: 10-30 అం. వా: 10-35 వాతావరణ సూచన, సమాప్తి. జనగణమన.

గోదావరి తీరప్రాంతపు రైతులు నదీపాత భూములపై హక్కు కోల్పోయేస్థితి:

రెమిషన్ రూల్సులోని సాంకేతికమైనఇబ్బంది కారణంగా తీరభూముల రైతులపై హెచ్చు బకాయి లేర్పడిన విచిత్ర స్థితి ఫలితం

అమలాపురం, ఆగస్టు 27

సాంకేతిక కారణాలవల, రూల్సులోని లోపాలవల్ల చాల సంవత్సరాల క్రిస్తులు సెస్సుదు 'బకాయిగా తేలి' గోదావరి తీరంలోని నదీ పాతం భూములపై రైతులు హక్కు కోల్పోయే స్థితి ఏర్పడింది.

తూర్పు గోదావరిజిల్లా అమలాపురం తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ చింతపల్లి కృష్ణమూర్తిగారీ విషయమై ప్రకటిస్తున్నారు.

"తూర్పుగోదావరి జిల్లాలోని అమలాపురం తాలూకాలో నదీపాతం భూములకలిగి లాంబు రెవిన్యూ బాకీ వున్న రైతాంగానికి గ్రామాధికారులు, తాలూకా తహసిల్దారు సంతకములతో బాకీలువెళ్లి వసూలే మీ భూములపై గల హక్కులు కోల్పోతారని రిజిస్టర్డు నోటీసులు యిస్తున్నారు. నదిపాతం భూములు కలిగిన లంక రైతాంగం గత అనేక సంవత్సరాల నుండి వారి స్వ పంపద్వారాను, వ్యవసాయాన్ను నదీ గర్భంలో కలిసిపోయిన రైతాంగ భూములకు యథా కి రు. 1-00 మాత్రమే నామమాత్రపు భూమి శిస్తు వసూలు చేయాలని ఆందోళన చేస్తున్నారు. కి రిశేషులు శ్రీ కళా వెంకట్రావుగారు యీ సమస్య పట్ల సానుభూతి పూర్వక వైఖరి అవలంబించి నప్పటికీ శేష రైతాంగపు కోర్కెను కూడా రూపు దరించలేదు. కానన సభలో లోగడ కొంత మంది రైతాంగపు కోర్కెను ప్రతిధ్వనింప చేసినప్పటికి చెబుతానముందు కంటా పూసినట్టు ప్రయోజనంలేకపోయింది.

గతంలో అమోదించబడిన అధిక శిస్తులపు వలితంగా నదీగర్భంలో కలిసిపోయిన ఈ భూములకు కూడా 75% అసమంజస శిస్తు విధించబడింది. లోగడ ఈ భూములకు మొత్తం శిస్తులో సగంమాత్రం రెమిషను యిస్తూ మొత్తం శిస్తువేసి నెస్సులు, మిగిలిన శిస్తు డిమాండు చేసేవారు. ఇట్టి రెమిషను యిచ్చే భూములు ఎ ఎ నా అధికశిస్తువిల్లనుండి మినహాయించకపోవుట కోడసియము. ప్రస్తుతం ఈ భూములకు 75% శిస్తురెమిషను యిస్తూ మొత్తం శిస్తుపైన నెస్సులుమీ లిన శిస్తు డిమాండుచేయుటవలన మరింత హెచ్చు డిమాండు అవుతోంది. అది ఎలావుం అంటే ఒక యజమాని పుషారుగా వున్నప్పుడు తన ఎదివారికి నెలకు రు 5 పెంచి, చికాకుగా వున్నప్పుడు నెలకు రు 10 లు తగ్గించిన చిరిసి చేష్టలూ వుంది. వీటి అన్నిటి వలితంగా గత 10, 12 సంవత్సరాలుగా వస్తు లు పెర్లిపడలేని స్థితిలో రైతాంగం వుండిపోయింది.

ఈ నదీపాతం భూములకు ఇచ్చేరెమిషన్ సందర్భములో కూడా రైతాంగానికి అన్యాయం జరుగుతోంది. నదీగర్భంలో కలిసిన పీటలో వున్న దానికి మాత్రమే రెమిషను యిస్తూ నదిపాతమై పేవ్యం చేసి నవుగాని యిసుక దిబ్బలు క్రింద వున్నవాటికి కూడా రెమిషను యిచ్చుటకు రూల్సులో అవకాశంలేని స్థితికాన పాగుతోందుంటే యిదెంత ఘోరమో వేరేవివరింద నవసరంలేదు.

ఇటీవల లంక రైతాంగ ఆందోళనవలన రెవెన్యూశాఖామాత్యులు అనదీ నదీ పాతం భూముల స్వభావ స్వరూపములను స్వయంగా పరిశీలించుటకు అమలాపురం, కొత్తపేట తాలూకాలలోని గోదావరితీర ప్రాంతములలోని గ్రామములలో పర్యటించిన సందర్భములో వానపల్లి, కమిని మొదలగు గ్రామములలో రైతాంగం, తాలూకా రైతు సంఘం, మంత్రికి తమ కనీస కోర్కెలను వివరిస్తూ మెమోరాండము సమర్పించారు, ఆ సందర్భములో. కానన సభ్యులు, మంత్రివర్యులు. వాటికి యిచ్చిన సమాధానము ఆశాజనకంగానే గోదరించింది. హైదరాబాదు వెళ్ళిన అనంతరం ఈ కానన సభ్యులు, మంత్రివర్యులు తమ వాగ్దానాలను కార్యరూపములో పెట్టకపోవటమేకాక. రైతాంగ ఆందోళనను కాసుకగా ఇట్టి రిజిస్టర్డు నోటీసులు. యిచ్చుటకు ప్రయత్నము పూను కొనుట విచారకరం.

అమలాపురం తాలూకాలోని ఇట్టి నదీ పాతం భూములుగల రైతాంగం వేలసంఖ్యలో వుండి రమారమి లక్ష రూపాయలు గత 10, 12 సంవత్సరములుగా ప్రభుత్వం వారు డిమాండు చేసిన ప్రకారం బాకీ వుండుట, ఈ బాకీలను రెవెన్యూ అధికారులు చేయు ఒత్తిడి రైతు సోదరులకు విదితమే.

ఈ తాలూకాలోని ఒక్క కమిని గ్రామం లోనే, రమారమి యం॥ 900 లకు 13 సంవత్సరములకు రు. 33,000 లు బాకీవుండుటేంతో గడ్డుసమస్యగావుంటే దోధపడుతుంది. ఈ సమస్య రాష్ట్ర వ్యాపితంగా నదీ ప్రాంత రైతాంగమును, కృంగదీసేదిగా తయారయిందంటే ఇది ఎంత ప్రాముఖ్యతగల విషయమో బోధపడుతుంది. కాబట్టి యీ సమస్యపై రాజకీయ పక్షవాదంతో సమిత్తం లేకుండా ఈ రైతాంగపుకోర్కెను కానసభలో మా. బైటాఖలపరచుటద్వారా ఆశేష రైతాంగమునకు, సహాయపడుట ద్వారా తమ ఏద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించాలని న్యాయమైన ఈ కోర్కె కానసభ పూర్వం పొందేవరకు నిర్విరామంగా కృషి చేయాలని, వినియంగా మనవి చేస్తున్నాను.

తమకు గల భూమి అంతా నదీ గర్భంలో కలిసిపోయి, దారీ తెన్నూ లేనివారు, పున్నదాంతోకొట్టిగనో, కప్పగనో కోల్పోయినవారు, సమిష్టగా సంఘటితమై ఈ దిగువకోర్కెలు. కానసబద్దం చేయబడేవరకు నిర్విరామంగా ఆందోళన చేయవలసి యున్నది.

1. నదీ పాతం భూములకు వున్న బకాయిలు యిస్తూను బాకీ చేస్తున్న రిజిస్టర్డు నోటీసులు ప్రభుత్వం పునఃపరిశీలించాలి.

2. నదీపాతం భూములకు వున్న బకాయిల నన్నింటిని ప్రభుత్వం రైటాఫ్ చేయాలి.

3. నదీపాతం భూములకు యికరు. 1-00 మాత్రం నామమాత్రపు శిస్తు వెస్సులులేకుండా వసూలు చేయాలి.

4. నదీ పాతమై తిరిగి సేద్యం చేయుటకు అనువైన భూములను వెంటనే సర్వే చేయించి రైతాంగం ఆదిరించేయాలి.

5. వస్తులు కట్టలేని కారణంగా నేటికి ప్రభుత్వ వరమైన రైతాంగ భూములను వెంటనే రైతులకు దక్షలు పరచాలి.

పై కనీస కోర్కెలు సాధనకు జరిగే సత్యంకల్పానికి రైతు శ్రేయోభిలాషులు, రాజకీయ నాయకులు, తదితర పెద్దలు ఆశేష రైతాంగం తగు సహకారం చేయుట ద్వారా ఫలదాయక స్థితిలో వున్న నదీపాతం భూములు గల రైతాంగమును అందరూ వుండి తోడ్పడవలసినదిగా విజ్ఞప్తి జేస్తున్నాను.

అంబేగ్రామ సర్పంచ్ అఘాయిత్యం

విజయవాడ, ఆగస్టు 28

విజయవాడ రూరల్ తాలూకా అంబేగ్రామ సర్పంచ్ కానం వీరన్న అనే అరుదు అంబేగ్రామానికి రోడ్డు నిర్మించేందుకు కమిటీలో తీర్మానించి మిగిలిన్నలో వ్రాశాడు. కంట్రాక్టుకూడా బోర్డు చేయించాలని జిల్లా సరిహద్దుకు ప్రతిపాదన పంపారు. ఎరిక్షు అమోదించి 90 వేలు మంజూరుచేశారు. ఎచిత్రం యేమంటే ఈ మొత్తంలో 25 వేలు సర్పంచు అడ్వాన్సుగా పొందారు. పంచాయితీబోర్డు పేరుతో చెక్కు ఇవ్వవలసి వుండగా వ్యక్తి పేరుతో చెక్కు ఇచ్చినందువల్ల ఆ డబ్బు అరిని జేబులోకి వెళ్ళింది. ఈ విషయం తెలియగానే బోర్డు డివిజనల్ పంచాయితీ ఆఫీసు శ్రీ పాండురంగ ఆ గ్రామానికి వెళ్ళి విచారణ తనిఖీ చేయగా ఇందులో కనట వ్యవహారంతా జరుగుటనిగనపని తెలుస్తున్నది. సర్పంచ్ మీద చర్య తీసుకోవలసి వుంటుందని పంచాయితీ అధికారులకు రిపోర్టు పంపారు

ఇది ఇలా వుండగా ఈ సర్పంచ్ మీద అవిశ్వాస తీర్మానం రాగా ఆగస్టు 3 వ తేదీన ఓటింగు తీసుకోవటానికి లోకల్ బోర్డు డిప్యూటీ కలెక్టరు తహశీల్దారు యశవంతి పంచాయితీ సమితి ప్రతినిధులు సిబ్బందితోవచ్చి ఆ గ్రామానికి వెళ్ళారు. ఓటింగులో పాల్గొనేందుకు అధికారులు వచ్చిన్న మెజార్టీ సభ్యులను అమాంతంగా సర్దుచు యిక్కడా వారు ఎక్కుకుపోయారు. ఈ ఘటనలు చూస్తున్న అధికారులు ఏమీ చేయలేక పోయారు అధికారుల సమక్షంలో సభ్యులను ఎక్కుకు పోవటంపై ప్రతి పౌరుడు ముక్కుమీద వేలు వేసుకొని ఇదెక్కడ ప్రజాస్వామ్యమని అనుకుంటున్నారు. ఈ సర్పంచ్ అఘాయిత్యం పొందిన పైకము ఈ తతంగానికి ఉపయోగించినట్లు చెప్పుకు టున్నారు. ఈ ఘటనలపై అధికారులు ఎవరూ జరిపించి తీ వచ్చారు తీసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

చిత్తూరుజిల్లా కాళహస్తి పురపాలక సంఘమునే నిర్వహించుచే "పి. వి. రామచంద్రరావు మునిసిపల్ చైర్మన్"కు రాష్ట్ర విద్యాశాఖామంత్రి శ్రీ అడూరి బలరామరెడ్డి గారు ఆగస్టు 25 న ప్రారంభోత్సవం గావించారు. ఈ సందర్భములో జరిగిన బహిరంగ సభకు స్థానిక మునిసిపల్ చైర్మన్ శ్రీ మాధవ రావుగారు అధ్యక్షత వహించారు. (వి. వి.)

ఆలమూరు దుర్ఘటనపై విచారణకు డిమాండ్

రామచంద్రపురం, ఆగస్టు 27

గౌతమీ నదిపై ఆలమూరువద్ద నిర్మితమవుతున్న కొత్త 21వ తేదీన కార్మికులు చనిపోయినందుకు తీవ్రమయిన విచారం వెలిబుచ్చుతూ, యీ సంఘటనపై న్యాయ విచారణ జరపాలని, చనిపోయినవారి కుటుంబాలకు, దెబ్బలు తగిలినవారికి నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ రాష్ట్ర నాడ డివిజన్ హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశం 22 వ. తేదీన శ్రీ డి. నరసింహారావుగారి అధ్యక్షతను రామచంద్రపురంలో జరిగినది. సమావేశములో డివిజన్ యూనియన్ కార్యవర్గ శ్రీచింతపల్లి కృష్ణమూర్తి గారు డివిజనల్ ఇంజనీయరుతో జరిగిన సంప్రతింపులు గూర్చి రిపోర్టు ఇచ్చారు.

తర్వాత డివిజన్ మహాసభ ఏర్పాట్లపై నిర్ణయాలు చేయబడినవి.

రాజమండ్రి కళాశాలలో షిఫ్టులు

రాజమండ్రి, ఆగస్టు 28

రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్సు కళాశాలలో 45 వ తేదీనుండి రెండు షిఫ్టులపద్ధతిని ప్రవేశపెట్టారు. ఈ షిఫ్టుపద్ధతి ననుసరించి ఉదయం 7 గంటల నుండి 9 గంటలు, మధ్యాహ్నం మరోభాగం నడుపబడుతాయి. ఆంధ్రప్రదేశ్‌లో షిఫ్టు పద్ధతి ప్రథమంగా ప్రవేశపెట్టిన కళాశాల ఇదే. ఈ రెండవ షిఫ్టు పద్ధతివల్ల 390 మంది విద్యార్థులు అదనంగా చేర్చుకోదగుటకు ప్రస్తుతం 1800 మంది విద్యార్థులున్నారు. పై సంవత్సరానికి ఈ సంఖ్య 2300 మందికి పెరగవచ్చు. (వి. వి.)

నిరసిల్ల చేనేత నాయకుల పట్లసబిత స్పెక్టర్ అక్రమం

సిరిసిల్ల, ఆగస్టు 24

చేనేత పిల్లవానిని ఒక రొక్క కొరడాతో కొట్టిన సందర్భమున ఆగస్టు 24 న లాల్ బహదూర్ చేనేత కార్మికసంఘ అధ్యక్షులు తాలూకా కమ్యూనిస్టు కమిటీ సభ్యులు అయిన శ్రీ ఆడెపు పెంటయ్య బి. ఎస్. టి. యు సి. కార్యదర్శి శ్రీ లక్ష్మీనారాయణ, చేనేత కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ గంగారాం నారదు సోలీసుస్టేషనుకు వెళ్ళి వివరించుచుండగా వారి పట్ల సబిత్ స్పెక్టర్ అతి దురుసుగాను, అసభ్యంగాను మాట్లాడాడు. గెజిటెడ్ నాన్ గెజిటెడ్ సబిత్ స్పెక్టర్ అహంభావంగా వ్యవహరించాడు.

రౌడీ తగినదర్య తీసుకో నందులకు పై నాయకులు తమ నిరసనను ప్రకటించారు.

ఇల్లెందు తాలూకాలో వ్యవసాయ కార్మికుల కూలి పెరుగుదల

వందితాపురం, ఆగస్టు 27

ఖమ్మం జిల్లా ఇల్లెందు తాలూకాలో, సంఘటిత పడిన వ్యవసాయ కార్మికులు, తమ కూలిని పెంచుకొన గలిగారు. రైతులు కూడ వారి కోర్కెల సామంజస్యాన్ని గుర్తించారు.

ఖమ్మంజిల్లా ఇల్లెందు తాలూకాలో, వందితాపురం, లింగాల గోపింద్రాల, పొన్నెకల్లు గ్రామాలలోవందల వ్యవసాయ కార్మికులు జాతీయ రైతులో వ్యవసాయ కార్మికసంఘాలను పెటుకున్నారు. వ్యవసాయకార్మికులు తమ సంఘంతో చేరటం యిదే ప్రథమం. వారు ఎంతో ఉత్సాహంగా సంఘ కార్యాలు తమ సంఘటిత శక్తిని పెంచుకున్నారు

అంతేగాదు. ఈ పై గ్రామాలలో నాటు కూలీ 6 నుండుకు కావాలని, జీవన వ్యయం పెరిగిన దృష్ట్యా ఈ కూలిని పెంచుమని రైతులను అడిగారు. కొత్తరింగాల గూడెం, దాల గ్రామములకోసి రైతాంగం సానుభూతిగా అమోదించి. 6 నుండుకు యివ్వటానికి అంగీకరించారు పొన్నెకల్లులో పాక్షిక జమాన్ని పొందారు. వీరు ఆనందంగా ఎకరాకు రూపాయి కూలిని పెంచుకోగలిగారు.

వందితాపురంలో పెద్ద రైతులు యివ్వ నిరాకరించారు. చిన్నరైతాంగం సానుభూతిగా అమోదించి యిచ్చారు మొదటికేసి యివ్వం అని అన్న పెద్దరైతులవద్దనుండి రాబట్టుకోవటానికి సమ్మె చేయక తప్పలేదు. ఆ గడ్డు 10 నుండి లేక కూలీలు నాటుకు పోకుండా సమ్మె చేశారు.

ఈసమ్మెను చూచిన పెదరైతులు వెంటనే 6 కుడలకూలి యివ్వటానికి అంగీకరించారు.

వందితాపురంలో ఈ విధంగా సమ్మె జరగటం దరిశలోనే ప్రథమం. దీనివల్ల కార్మికులు స్థామరస్యంగా తమ బ్యాకతను దాటి చూపించారు. ఐక్యత వున్నవారు, సంఘాన్ని బలపర్చుకున్నవారు సాధించలేనిదంటూ ఏమీ వుండదన్న మాట నిజ్జారాన్ని. ధైర్యాన్ని కార్మికులు పొందారు.

ఈప్పుగల్లు గ్రామ యువజన సంఘ కమిటీ

విజయవాడ, ఆగస్టు 28

కృష్ణాజిల్లా ఈప్పుగల్లు గ్రామయువజన సంఘ సమావేశం శ్రీ చదలవాడనరసింహారావు అధ్యక్షతను నిన్న జరిగింది.

సమావేశానికి కృష్ణా జిల్లా యువజనసంఘ కార్యదర్శి శ్రీ కొల్లు నాగేశ్వరరావు, కార్యదర్శి సత్యం శ్రీ క్రిపర్తి సూర్యారావు, సంధ్యాత్మ పెద్ద రేవన్ అరనెజమ శ్రీశేఖర్ హాజరయ్యారు.

శ్రీ నాగేశ్వరరావు సమావేశాన్ని ప్రారంభిస్తూ నేడు దేశంలో ప్రజలు ఏమనుకొంటుంటారనే భవిష్యత్తు మరింత దుర్భరంగా తయారయే ప్రమాదం వున్నదనీ నేడు పాకిస్థాన్ దుర్మార్గమణను త్రిప్పి కొట్టారన్నారు. దేశంలో దొంగ వ్యాపారాలను అమలుపరిచే తీరాల్సి యువజనసంఘ నిర్మాణం ప్రధానమని వివరించారు.

తదుపరి సమావేశం గ్రామ వయోజనులకు ఎదిష్టవంతమైన రాత్రి పాఠశాల నిర్వహించాలని నిర్ణయించారు.

ఈ దిగువవారితో ఒక తాత్కాలిక కమిటీని ఎన్నుకొన్నారు. కన్వీనర్ శ్రీ పెండెం బుల్లియ్య. సభ్యులు శ్రీ కందర్ప యలమంద శ్రీ జంగం రామయ్య శ్రీ గుడా వీరయ్య శ్రీ గోగులముడి పోతరాజు.

రాజోలిబండ కాలువ క్రింది రైతుల బాధలు

రాజోలిబండ రైట్ వర్షన్ కాలువ ప్రారంభించబడి ఒక తరము గడించుచున్నప్పుడు ఇంతవరకు పూర్తి చేయబడలేదు. కాలువ విధానంగా, నిర్వహ్యముగా పని జరుగుచున్నట్లు తెలియుచున్నది. హెడ్ వర్క్సు రాజోలిబండ మైసూరు స్టేటులో గలదు. మైసూరు స్టేటులో దాదాపు పదిగ్రామాలు మాత్రము యీ స్కీము క్రింద నీరును పుపయోగించును. మిగతా మొత్తము కాలువ గద్వాల, ఆలంపూరు తాలూకాల గ్రామ రైతులకు పుపయోగ పడుచున్నది. మైసూరులో పారుదల గల ఆ పది గ్రామాలు సహితము ఆంధ్రభాష మాట్లాడు ప్రజలున్న గ్రామాలు. ఆంధ్ర ప్రదేశ్‌లో చేరదగిన, చేరవలసిన గ్రామాలు. ఎన్నదో మన ప్రభుత్వము యీ పనిని సాధించి వుండవలసినది, హెడ్ వర్క్సు మైసూరు ప్రభుత్వము క్రింద వుండుటచేత, చాలా ప్రమాద భరితమైన పరిణామాలు ప్రతి సంవత్సరము సంభవించుచున్నది.

ఈ కాలువ యొక్క అత్యధిక లాభము ఆంధ్రప్రదేశ్ ప్రజలది గనుక, యీకాలవ పై మైసూరు ప్రభుత్వము నిర్లక్ష్యము చూపుచున్నది. తప్పనిసరిగా ప్రభుత్వము ప్రధాన కాలవలో మైసూరు ప్రాంతపు సరిహద్దులోనే గండ్లు పడుచున్నవి, తత్ఫలితంగా కలిగేట్లు చేయవచ్చును. నాట్లు వేయవచ్చును, రైతులకు నీరు లభించక నానా కష్టాలు, నష్టాలు పడవలసి వస్తున్నది, వరుసగా కొన్ని సంవత్సరములు యిదేవిధంగా జరుగుచున్నవి. పక్కా గట్టి పటిష్టత మాత్రము యింతదనుక చేయబడలేదు. ప్రస్తుత సంవత్సరంగూడ యిదే జరిగినది. ఇప్పటికి పదహైదరోజులుగా నీటిపారకం నిలిపివేసి. గండ్లు యింతవరకు పూడ్చబడలేదు. ఇందుకు బాధ్యత ఎవ్వరిదో ప్రజలకు తెలియక తికమక పడుచున్నారు. కరిగేట్టు వగం వగం చేసుకొన్న రైతులు. కొంత నాట్లు వేసుకున్న రైతులు కష్టములు నష్టము వర్ణింప నక్కరలేదు.

ఈ కాలువ క్రింద భారీ యిరిగేషన్ క్రింద కొంత భాగము తేరకి యిరిగేషన్ క్రింద కొంతభాగము ఆయకట్టుగా నేద్యములు చేయబడుచున్నవి. (భారీ యిరిగేషన్ అనగా తరి కాలువలో అడుకట్టులుకట్టి మొత్తము నీరును తమ తూములకు మళ్ళించుకొని పోదుము. పి. డబ్ల్యు. డి. వారు కిల్లార యీ అక్రమాలు చూస్తూ పూరకుంటారు. రెవెన్యూ వారేమో కాలువ మా అధీనములోలేదు కనుక మేము జోక్యము చేసుకొనుటకు వీలులేదంటారు. పి. డబ్ల్యు. డి. వారేమో బందోబస్తు చేయుటకు మేము పోలీసువారము కాదంటారు. గత సంవత్సరం కాలువ చివరగల గ్రామాల రైతులు ఎన్ని వ్యాయములు మీద పెట్టుకున్నను, యీ అక్రమాలు నివారింపబడలేదు. నీరు సరిగా లభించక, అనేక గ్రామాల రైతులు అనేక కష్టనష్టములపాలు గావలసి వచ్చెను. ఈ ప్రకారము చివరి గ్రామాల ఇక్కట్టుల గురించి ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం మొర పెట్టుకొనుటజరుగుచునేయున్నది. కాని పరిష్కార చర్యలు గైకొనబడలేదు.

గత సంవత్సరంము, పుడవల్లి కందువాడు, తక్కశీల, మారామునుగాల, ప్రాగుటూరు, శేరివల్లి, యిటిక్యాలహరుడు మొదలయిన చివరి గ్రామాల రైతులు నీరుసరిగా లభిందనందున నంటలు సంతక చాలా నష్టములు పొందియున్నారు. ప్రభుత్వము వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పైగా నీటి పన్ను గూడ వసూలు చేశారు.

ఈ ప్రాజెక్టు క్రింద దాదాపు లక్ష ఎకరాలు అయకట్టు క్రిందికి తేబడుచున్నది. కాని భూములు దక్కుచేయుటకు, బండింగు నిమిత్తము, బుల్‌డోజర్లు సరఫరా చేయబడుట లేదు. ఇందువల్ల రైతులు కొత్తగా తరి చేయుటలో అనేక యిబ్బందులు పడుచున్నారు. రసాయనిక ఎరువుల సరఫరా గూడలేదు

ప్రభుత్వమువారు క్రింది చర్యలు తక్షణమే తీసుకుంటారని మనవి చేయుచున్నాను.

1. ప్రాజెక్టుప్రాంతమును ఆంధ్రప్రదేశ్‌లో చేర్చుటకు సత్వరచర్యలు గైకొనాలి.

2. ప్రతిసంవత్సరం ప్రధాన కాలువకు పడుచున్న గండ్ల విషయంతో శ్రద్ధ తీసుకొని ఇకమీదట పడకుండా గట్టిచర్యలు గైకొనాలి.

3. ఈ సంవత్సరాంతములోగా, వచ్చే సీజనులోగానైనా మిగిలియున్న కాలవ నిర్మాణము పనులు పూర్తిచేసి కాలవ పూర్తి పని మోగములోకి తేవాలి.

4. రసాయనిక ఎరువుల సరఫరా విరివిగా చేయాలి. నీటిన్నంతవరకు బుల్‌డోజరు ట్రాక్టర్లు సరఫరా చేయాలి.

5. కొత్తగా మొదటినంవత్సరము సాగు చేసుకొనే భూములకు నీటి పన్ను తీసుకోకూడదు. రెండవ సంవత్సరము నార్గింటి హుస్సా. మూడవ సం॥ అర్థము నీరు దువా. నాల్గవ సంవత్సరము పూర్తిగాను వసూలు చేసుకుంటేసేగాని. రైతులు బాగుపడజాలరు. మొదటి సం॥నుండే నీటి పన్నును వసూలు చేయుచున్నారు. ఇది అక్రమము.

(6) ఈ కాలవ క్రింద ఒక పంటకు మాత్రమే నీరు యిస్తున్నారు. రెండవ పంటకు నీరు ఖచ్చితంగా ఇచ్చే ఏర్పాటు చేయాలి.

పై సూచనలు ప్రభుత్వమువారు ఆలోచించి తక్షణ చర్యలు గైకొంటారని ఆశించుచున్నాను.

రాజమండ్రి కళాశాలలో షిఫ్టులు

రాజమండ్రి, ఆగస్టు 28

రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్సు కళాశాలలో 45 వ తేదీనుండి రెండు షిఫ్టులపద్ధతిని ప్రవేశపెట్టారు. ఈ షిఫ్టుపద్ధతి ననుసరించి ఉదయం 7 గంటల నుండి 9 గంటలు, మధ్యాహ్నం మరోభాగం నడుపబడుతాయి. ఆంధ్రప్రదేశ్‌లో షిఫ్టు పద్ధతి ప్రథమంగా ప్రవేశపెట్టిన కళాశాల ఇదే. ఈ రెండవ షిఫ్టు పద్ధతివల్ల 390 మంది విద్యార్థులు అదనంగా చేర్చుకోదగుటకు ప్రస్తుతం 1800 మంది విద్యార్థులున్నారు. పై సంవత్సరానికి ఈ సంఖ్య 2300 మందికి పెరగవచ్చు. (వి. వి.)

ఘనపురం బ్లాకులో రామలముందర్రెడ్డి కొత్త ఎత్తుగడలు

ఘనపురం, ఆగస్టు 23

సరంగల్ జిల్లా ఘనపురంవారు కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. అజ్జ హాసుగారు యిలా వ్రాయబడినారు.

ఘనపురంబ్లాకు ధర్మసాగరం దాని చుట్టుపట్ల గ్రామాల ప్రజలపై, రావుల ముకుందరెడ్డి నాయకత్వాన గత పది సంవత్సరాలుగా సాగుతున్న దౌర్జన్యకాండ నేడు కొత్తరూపం దరిస్తోంది.

ఇతని ప్రకా వ్యతిరేక దర్యలకు ధర్మసాగరం వ్యవసాయ కార్మిక ప్రజల సంఘటితపడి రజతోలు, నాయిబ్రాహ్మణ మరియు యితర వృత్తుల కార్మికులు రెండు నెలలుగా పనులు చేయడం మానుకున్నారు. వీరిపై పగబూని రకరకాల పనిముట్లు దొంగిలించి పెడుతూ చేసించి, వారిలేవ్వో ఉన్నదానలు. కుండలు పగులగొట్టి నష్టం చేయడం జరిగింది. అయినా ఉద్యమం బలంగా నడుస్తున్నది. ఉద్యమాన్ని బలంగా గ్రామములకు వారిలోవారికి తగుపెట్టి దీంతిముల తన ముకాలు దెందిన వీరి పిరర్యాలు. ఇతనికి రామస్వామి, బొమ్మకంటి, బొడ్డు అరోగ్యం, పిక్కలయ్యకొంతం, చిన్నహుస్సేను, రావుల నారాయణ రెడ్డి చిన్న కృష్ణారెడి వగైరాలతో, ఆగస్టు నెల 12.13 తేదీలలో వారిని, రేవులో ఆడనీకి బట్టలపై ప్రాదాకం తట్టిదారు. ఎలిక్షన్ వేలు యాసాయిల బటలు నష్టము కాకుండా. ఇ

అంబాలాలో సివిల్స్‌పై పాక్ విమానాల దాడి

సెయింట్ పాల్స్ కెథెడ్రల్ ధ్వంసం; కంటోన్మెంటు పాంతంలోని ఆంగ్లికన్ చర్చికి విశేష నష్టం

అంబాలా, సెప్టెంబరు 20.

పాకిస్తానీ విమానాలు నేటి తెల్లవారుఝామున అంబాలా లోని అతి పురాతనమైన సెయింట్ పాల్స్ చర్చిపై రెండు డెయ్యిపౌనుల బాంబులు వేసిన ఫలితంగా, చర్చి ధ్వంసమై పోయింది.

చరిత్ర ప్రసిద్ధిగల ఈ చర్చి 150 సంవత్సరాల క్రితం నిర్మితమైనది.

శత్రు విమానాలు వేసిన బాంబులు చర్చి పై కప్పును పూర్తిగా నాశనం చేసినది. హాలులో ఉన్న దైవ పీఠంపై పడ్డాయి. హాలుమొత్తం అగ్నిజ్వాలలు మయమైంది.

గత సాయంత్రం 7—30 గంటలనుండి మరుసటి ఉదయం నాలుగువరకు గంటలవరకూ శత్రువిమానాలు ఆరుసార్లు అంబాలాపై దాడి ప్రయత్నించాయి.

గతరాత్రి మన విమాన విధ్వంసక శతఘ్నులు నాలుగుసార్లు కాల్పులు జరిపాయి.

పాక్ విమానాలు బాంబులు వేసిపోయిన తర్వాత, చర్చిశిథిలాలను సందర్శించిన ఒక ఎ. టి. ఐ. విలేకరి చర్చిగోపురం ఒక్కటే పాలంబరాటికి దెబ్బతినకుండా నిలిచివున్నదని తెలియజేస్తున్నాడు.

చర్చి ఆవరణ అంతటా అల్యూమినియం పూత పూయబడిన రేకుల ముక్కలు, ముక్కు దూలాలు, రంగు రంగులుగా కళాత్మకంతో తయారైన గాజు సామాన్లు, ఇటుకలు, తొలిపోయిన ఒలిపోస్ తీగెలు, విద్యుత్తీగెలు, భీభత్సంగా పడిఉండటం ఎ. టి. ఐ. విలేకరి చూశాడు.

దాడి జరిగిన తర్వాత, అమృత్‌సర్ బిషప్ రిచర్డ్ డబ్ల్యు. సి. ఆనంద్ చర్చి శిథిలాలను సందర్శించి "భగవంతుని ఆలయాన్ని ఇలా శత్రువిధంగా ధ్వంసం చేయటం నా హృదయాన్ని ఛిన్నాభిన్నం చేసివేస్తున్నది" అని ఎ. టి. ఐ. విలేకరితో అన్నారు.

నిన్న ఉదయం పాకిస్తానీలు వేసిన బాంబులు, అంబాలా కంటోన్మెంట్‌చర్చి దెబ్బతినటంపట్ల ఆయన తీవ్రవిచారాన్ని వ్యక్తం చేశారు.

కంటోన్మెంట్‌లోని ఆంగ్లికన్‌చర్చి బాంబులకు గురికాకపోయిన వెంటనే, అందులో పాకిస్తాన్‌కు చెందిన భాగాలలో కొన్నింటికి నిప్పంటుకున్నది.

అమృతసర్, సెప్టెంబరు 20 : అమృత్‌సర్‌పై దాడిచేయటానికి పాకిస్తానీ సాబర్ జెట్ విమానాలు నిన్న అయిదుసార్లు ప్రయత్నించాయిగాని, మన విమాన విధ్వంసక శతఘ్నులు కాల్పులవల్ల ఆ ప్రయత్నాలు విఫలమైనట్లు తెలియవచ్చింది.

—:o:—

మెహతా మృతికి రాష్ట్రపతి సంతాపం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19 : గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ వి. మెహతా, ఆయన భార్య మరియు జాబిన్‌ల మరణంపట్ల రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్, ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజ్, కేంద్ర మంత్రులు తమ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

మెహతా దంపతుల విషాద మరణం పట్ల సంతాపం కలిగించినదని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఆయన గుజరాత్ గవర్నర్‌గా ఒకే పందేరం పంపుతూ ముఖ్యమంత్రి కుటుంబానికి తన హృదయపూర్వక సానుభూతి అందజేయవలసినదిగా కోరారు.

ప్రధానమంత్రి సంతాప సందేశం పంపుతూ శ్రీ మెహతా దేశసేవకు తన జీవితాన్ని అంకితం చేశారని, గుజరాత్ ముఖ్యమంత్రిగా ఆయన ఎంతో విజయం సాధించారని అన్నారు.

శ్రీ మెహతా జీవితసంగ్రహం

శ్రీ బల్వంత్‌రాయ్ మెహతా 1899 నవంబరు 19వ జన్మించారు. బొంబాయి విశ్వవిద్యాలయంలో పట్టభద్రులై 1920లో రాజకీయరంగంలో ప్రవేశించారు. అప్పటి నుంచి నేడు విమాన ప్రమాదంలో మృతి చెందినవరకు 45 సంవత్సరాలపాటు వివిధ పదవులలో ఆయన దేశసేవ చేశారు.

స్వదేశ సంస్థానాల ప్రజలు హక్కులకై పాల్గొన్న పోరాటంలో ఆయన ప్రముఖ పాత్ర వహించారు.

భావనగర్ సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వం స్థాపనకు కృషిచేసి శాసనసభలో ప్రతిపక్ష నాయకుడుగా వ్యవహరించారు. తదుపరి సంస్థానానికి ముఖ్యమంత్రిగా ఎన్నికైనారు.

జిల్లా, ప్రదేశ్ కాంగ్రెసు సంఘ నాయకుడుగాను, కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడుగాను, ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శిగాను ఆయన పదవులను నిర్వహించారు.

ప్రత్యేక రాష్ట్రంగా సౌరాష్ట్ర అవతరించడంతోఆయన ఆ ముఖ్యమంత్రి పదవి చేపట్టారు.

1952 నుంచి 1957 వరకు ఆయన లోకసభ సభ్యుడు, పార్లమెంటరీ పార్టీ కార్యదర్శిగా, అంచనాల సంఘం అధ్యక్షుడుగా సేవ చేశారు. స్వాతంత్ర్యోద్యమచరిత్ర పుస్తకాల సంపుటానికి కార్యదర్శిగా వ్యవహరించారు.

నేడు దేశమంతటా ఎంచాయితీ రాజ్యంగా అవతరించిన ప్రజాస్వామ్య వికేంద్రీకరణ సూత్రాన్ని రూపొందించడంలో శ్రీ మెహతా పాత్ర మరువరానిది. మెహతా కమిటీ సిఫార్సులతో పంచాయితీ రాజ్యానికి ప్రతిపదిక.

స్వర్గీయ గాంధి, నెహ్రూ, పటేల్‌వంటి ఉగ్ర నాయకులతో ఆయన సన్నిహిత సంబంధాలను కలిగి ఉండి వారి ప్రశంసలను పొందారు.

రాజకీయంగా పాకిస్తాన్‌కు ఓటమి

భద్రతామండలి తీర్మానంపై పరిశీలకుల అభిప్రాయం

న్యూయార్క్, సెప్టెంబర్ 20 : సెప్టెంబర్ 22వ తేదీన భారత్, పాకిస్తాన్‌లు రెండూ తమ పోరాటాన్ని విరమించాలని ఆదేశిస్తూ, భద్రతామండలి నేడు ఆమోదించిన తీర్మానంలో భారత్‌కు ఆశాభంగం కలిగించే అంశాలు కొన్ని ఉన్నప్పటికీ, దౌత్యరీత్యాను, రాజకీయంగాను ఆ తీర్మానం పాకిస్తాన్‌కు హోమి వంటిదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

యుద్ధవిరమణ ప్రతిపాదనకు భారత్ మనుముఖత్వాన్ని వ్యక్తం చేసిన విషయాన్ని, పాకిస్తాన్ విముఖత్వాన్ని చూపిన విషయాన్ని తీర్మానంలో గుర్తించడం జరిగింది. రెండు దేశాలనుంచి "వైవిధ్యంలో కూడిన సమాధానాలు" వచ్చినవని తీర్మానం పీఠికలో పేర్కొనడమే ఇందుకు నిదర్శనమని పరిశీలకులు అంటున్నారు.

రాజకీయ అంశాలపై మలేసియా అసమ్మతి

తీర్మానంలోని రాజకీయమైన అంశాలపై మలేసియా, సింగపూరులను వెలిబుచ్చింది.

పాకిస్తాన్, జోర్డాన్‌లు ఎంతగా ప్రయత్నించినప్పటికీ, కాశ్మీరు సమస్యపై వెనుకటి తీర్మానాలను గురించి ఈ తీర్మానంలో ఏ విధంగాను ప్రస్తావించడం జరుగలేదు.

కాశ్మీరు సమస్యను స్థైర్యస్థితిద్వారా పరిష్కరించడంకోసం "స్వయం నిర్వాహక సభ్యుంటే" కలిగినట్లుగానే యుద్ధాలాగ్ని పర్యవసించేయాలన్న అంశాన్ని, యుద్ధవిరమణతో జతపరచేటట్లు చేయడానికి పాకిస్తాన్ చేసిన అనేక ప్రయత్నాలు విఫలమయ్యాయి.

1962లో నెహ్రూ, అయూబ్‌ఖాన్‌లు చేసిన సంయుక్త ప్రకటనసూచనకూడా తీర్మానం పీఠికలో ప్రస్తావించ జేయడానికి పాకిస్తాన్ విఫలయత్నం చేసింది. కాశ్మీరు అంచుకు సంబంధించిన ఇతర విషయాలపై ఉభయ దేశాల మధ్య విభేదాలు ఇంకా పరిష్కారం కాలేదన్న అంశం మాత్రం తీర్మానంలో ఉన్నది.

భారత్‌కు నచ్చజెప్పడానికి ఉథాంట్ యత్నం

బేషరతుగా యుద్ధవిరమణకు భారత్ సంసిద్ధతను తెలిపిన విషయాన్ని గుర్తించడంలో తాను ఎందుకు విఫలమైనదీ ఉథాంట్ నేడు భారత ప్రతినిధులకు వివరించారు.

భద్రతామండలి తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత శ్రీ థాంట్ తన శైథిల్యాన్ని గురించి భారత ప్రతినిధివర్గానికి నచ్చజెబుతూ తనకు శ్రీ శాస్త్రి పంపిన సమాధానం సెప్టెంబరు 16వ తేదీన అందినదని, 16వ తేదీగల తన లేఖను పంపక ముందే ఇది అందినదనడం విస్మయకరమని, అయితే అలాంటి లేఖనే అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్‌కు, శ్రీ శాస్త్రి లేఖ తనకు చేరకముందే, పంపివేయడం జరిగిందని తెలిపారు.

ఉభయ దేశాల వైఖరిలోగల వ్యత్యాసాన్ని గుర్తించడంలో సమితి ప్రధాన కార్యదర్శి విఫలమైనందుకు మలేసియా ప్రతినిధి శ్రీ రాధాకృష్ణరమణి, భారతప్రతినిధి శ్రీ చాగ్లా కూడా విమర్శించారు.

శ్రీ శాస్త్రి సమాధానాన్ని ప్రాథమిక వివేదికలో పొందుపరచినందువల్ల ఇప్పుడు తిరిగి దానిని గురించి ప్రస్తావించడం అవసరంలేదని తాను అభిప్రాయపడడం జరిగినదని శ్రీ ఉథాంట్ సమాధానమిచ్చారు.

—:o:—

లాహోర్ రంగంలో పాక్ జెట్ కూల్చివేత

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 : లాహోర్ రంగంలో నేటి మధ్యాహ్నం జరిగిన వైమానిక యుద్ధంలో భారత వైమానిక బలగం పాకిస్తాన్ శాబర్‌జెట్ విమానాన్ని కూల్చివేసింది. వైమానిక యుద్ధాలలో మన విమానాలు కూల్చివేసిన పాక్ శాబర్ జెట్‌లలో ఇది 32వ విమానం.

చైనా జోక్యం

అరబ్ రిపబ్లిక్ ఆందోళన

బీరూట్, సెప్టెంబరు 19: ఫిలిప్పీన్ సంఘర్షణ పట్ల అసలే ఉద్రిక్తంగా వున్న పరిస్థితులను వినియోగించుకొనడానికి కమ్యూనిస్టు చైనా ప్రయత్నించడం పట్ల అరబ్‌రిపబ్లిక్ అధికారవర్గాలు ఆందోళన వ్యక్తపరుస్తున్నవి.

1956 తో సూయెజ్ యుద్ధం సమయంలో ఆంగ్లో—ఫ్రెంచి ప్రభుత్వాలు అరబ్ రిపబ్లిక్‌కు ఇచ్చిన హెచ్చరికలు ఫలితంగా కమ్యూనిస్టు చైనా ఇచ్చిన హెచ్చరికలు ఉన్నప్పటికీ పోరాటం కలవని కూడా కయిరో లోని అధికార వర్గాలు వివరిస్తున్నవి.

—:o:—

లేనిపోని సాకులతో కయ్యానికి యత్నం

చైనా తాజా లేఖపై అధికార వర్గాల వ్యాఖ్య

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19—సిక్కిం సరిహద్దులో జెట్ భూభాగంపై భారత్ నిర్మించనదని ఆరోపిస్తున్న సైనిక స్థావరాలపై నమస్త్రి తన ఖేదిని తామే స్వయంగా చేసిన ప్రతిపాదనను చైనా నేడు నిరాకరించడం "అసాధారణ"మని అధికార వర్గాల వారు నే డిక్కడ వివరించారు.

ఈ సూచనకు మనం ఇదివరకెప్పుడో అంగీకరించనందువల్లనే తాపిప్పుడు నిరాకరిస్తున్నట్లు చైనా నేటి లేఖలో వాదించింది.

ఈలాంటి వాదన అసాధారణమని, అధికార వర్గాలవారు అన్నారు.

తాము ఆరోపిస్తున్నట్లుగా అ స్థావరాలు అక్కడ ఉన్నాయని భారత్ అంగీకరించిందని వారు చెప్తున్న వక్రభాష్యం అర్థరహితం. ఒకవేళ అది నిజమే అయి ఉంటే, సమస్త్రి తన ఖేదికి భారత అంగీకరించి ఉండేది కాదని అధికారులు వివరించారు. భారత్ కలహానికి ఏదో ఒక సాకుకల్పించుకోవాలనైనా యత్నిస్తున్నట్లు ఈ ధోరణివల్ల స్పష్టపడుతున్నదని అధికారవర్గాలవారు వివరించారు.

—:o:—

శాస్త్రి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

మరొక దేశంపై దురాక్రమణ దిగడు.

"ఆసియా రాజ్యంపై భారతదేశం పెత్తనం చెలాయిస్తున్నదని చైనా అభిప్రాయం అందుచేతనే అది తన దురాక్రమణ వైఖరిని సమర్థించుకొనడంకోసం ఆసియా రాజ్యాల పంక్తికునిగా నటిస్తున్నది. ఆసియాలో ఆధిపత్యాన్ని పొందాలన్నదే చైనా ప్రధాన లక్ష్యం. గా కన్పిస్తున్నది. అత్యధికాంశం ఏ దేశమూ దీనిని లక్ష్యపెడినజాలదు. (మళ్లీ హార్షధ్వనులు.)

"ఆసియాలోని ప్రతి దేశం అది చిన్నదైనా, పెద్దదైనా, దుర్బలంగా ఉన్నదైనా లేక బలీయమైనదైనా సమాన్య ప్రాతిపదికపై తన స్వాతంత్ర్యాన్ని, సర్వసత్తాక ప్రతిపత్తిని రక్షించుకొనే హక్కును పూర్తిగా కలిగివున్నది. (తిరిగి హర్ష ధ్వనాలు.)

"చైనా పెత్తనాన్ని ఈ దేశాలలో ఏ ఒక్కటీ ఆమోదించజాలదు.

"భారతదేశంలో అంతర్భాగమైన కాశ్మీరును గురించి మనం ఏమిచేయాలో, ఏమిచేయకూడదో శాసించే అధికారం తనకు కలదన్న చైనా వాదాన్ని మనం పూర్తిగా తిరస్కరిస్తున్నాము(పెద్ద పెట్టున జయధ్వానాలు).

"చిన్న చిన్న విషయాలపై ఏర్పడిన విభేదాలను శాంతియుత పద్ధతులద్వారా పరిష్కరించుకొనడానికి మనం ఇప్పటికీ సిద్ధంగా ఉన్నాము. అదే విధంగా ఏమైనప్పటికి చైనా తన శ్రీముఖంగడువును మరొక 72 గంటలపాటు పొడిగించికూడా సిక్కిం, లడక్‌లు రెండింటిలో మన సరిహద్దు చౌకీలపై ఇప్పుడే కాల్పులు ప్రారంభించడాన్నిబట్టి దురాక్రమణతోకూడిన దాని ఉద్దేశ్యాలు తేటతెల్లమవుతున్నవి.

"చైనీయులు దురాక్రమణకే ఒడిగట్టినట్లయితే మన శక్తినంతటిని ధారవోసి దేశాన్ని రక్షించుకొంటాము.

"చైనా లేఖకు ఈ వేళనే సమాధానం పంపిస్తాము".

భద్రతామండలి తీర్మానంపై నేడే ప్రకటన

ఐక్యరాజ్యసమితి భద్రతామండలి ఆమోదించిన తీర్మానం పూర్తి పాఠం ఇంతకు ముందే తనకు అందినదని శ్రీ శాస్త్రి సభవారికి తెలియజేశారు. "సహజంగా దానిని జాగ్రత్తగా, శ్రద్ధగా పరిశీలించవలసి ఉన్నది. "రేపు సభలో దానిపై నేను ఒక ప్రకటనను చేయవచ్చునని" కూడా ఆయన చెప్పారు.

లడక్, సిక్కింలలో చైనీయులపై ఎదురు కాల్పులు జరపడానికి మన సేనలకు ఉత్తర్వులు జారీ అయినవా అని శ్రీనాథ్ పాయ్ అడుగగా మన వారిని ప్రతిఘటిస్తామని, వారితో పోరాడుతామని మాత్రమే తాను ఇప్పుడు చెప్పగలనని ప్రధాని జవాబిచ్చారు.

"టిబెట్‌లో భూతాన్ని చంపడంద్వారా భారత్ ప్రతీకార చర్యను తీసుకోగలదా" అని డాక్టర్ రామ్ మనోహర్‌లోహియా ప్రశ్నించగా ప్రధాని ఎలాంటి జవాబును ఇవ్వలేదు.

—:o:—

19 మంది రైల్వే కార్మికుల మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 : పాకిస్తాన్ బాంబులు వేయడం ఫలితంగా ఇంతవరకు 19 మంది రైల్వే కార్మికులు మరణించారని, నేడిక్కడ అధికారయుతంగా తెలియవచ్చింది.

పనా విమానాశ్రయంపై శతఘ్నుల దెబ్బకు అగ్నిమయమైన పాకిస్తాన్ గ్రామంలో కూలి పడిపోయిన ఒక పాకిస్తానీ జెట్ విమానాన్ని పరిశీలిస్తున్న గ్రామీణులు.

భారత్, పాక్ పోరాటం:

పరిష్కార సూత్రానికై భద్రతామండలియత్నం

3 గంటలు చర్చించినా అంగీకారం కుదరని స్థితి: నేడు ఉదయం సమావేశం

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 19—భారత్ పాకిస్తాన్‌ల మధ్య ప్రస్తుత పోరాటాన్ని విరమించేయడానికి పరిష్కార సూత్రాన్ని రూపొందించడానికి భద్రతా మండలి సభ్యులు నేడు మూడు గంటలపాటు చర్చించి, ఆ తర్వాత మరి కొన్ని గంటలపాటు పరిష్కార సూత్రమేది రూపొందలేదు.

యుద్ధ విరమణ — విత్తిస్థితిలో కాశ్మీర్ సమస్య పరిష్కారానికై చర్చలు జరపవలసినదన్న విజ్ఞప్తిని కూడా దేశీయంగా లేదా అనేదే చిక్కు సమస్యగా పరిణమించిందని అధికార్వర్గాలవారు పేర్కొన్నారు.

యుద్ధ విరమణలో, కాశ్మీర్‌లో స్థితి స్టేట్ జరిపే ఏర్పాటును జోడించాలని పాకిస్తాన్ కోరుతున్నది. భారత్ అలా రెండు సమస్యలు కలపడాన్ని దృఢంగా తిరస్కరిస్తున్నది.

భద్రతామండలి సభ్యులు నేడు లోపాలు కారిగా జరిపిన చర్చలలో, ఉభయులకు సమ్మతమైన పరిష్కారాన్ని రూపొందించాలని యత్నించారు. మూడు గంటల సేపు చర్చలు జరిపిన పిమ్మట భద్రతామండలి తాత్కాలిక అధ్యక్షుడైన శ్రీ చార్లెస్ యూస్ట్ ఒక ప్రకటన చేస్తూ సమాలోచనలు ఇంకా కొనసాగుతున్నాయనీ, నేడు మండలి సమావేశం జరుగగలదనే ఆశిస్తున్నామని అన్నారు.

భద్రతామండలి భారత ప్రమాణిక కాలం ప్రకారం రేపు ఉదయం 7.30 గంటలకు జరపాలని తాత్కాలికంగా నిర్ణయం కైకొన్నారని ప్రతినిధులు అన్నారు.

ప్రస్తుతం పరిశీలనలో ఉన్న ముసాయిదా తీర్మానంపై ఆగ్రరాజ్యాలవారికే ఏకాభిప్రాయం కుదరలేదని తెలుస్తున్నది. అదేవిధంగా తీర్మానించడానికి విముఖత వ్యక్తమవుతున్నది. కాశ్మీర్‌లో సమితి పరిశీలకుల సంఖ్యనుపెంచాలని ముసాయిదాసూచిస్తున్నది.

—:o:—

చైనా సేనల కాల్పులు

(1 వ పేజీ తరువాయి)

సరిహద్దు వెంట పరిస్థితులు ప్రమాదకర మలుపులు తిరుగుతున్నవి. ఇటీవల చైనా దళాలు కదలికలు చేపడ్డట్టు కనిపిస్తున్నవి.

రాయిటర్, సెప్టెంబరు 20 : సిక్కిం సరిహద్దులో చైనా దళాలు కదలికలు చేపడ్డట్టు కనిపిస్తున్నవి. మరొక ప్రాంతంలో కొందరు చైనీయులు ఒక అప్పటి మీద కూర్చుని ఉండగా, మరి కొందరు పరిహద్దుకు దగ్గరిగా కొండ శిఖరాన్ని ఎక్కుతున్నారు.

నాథులాకనుమ శిఖరంపైన ఒక స్మృతి చిహ్నం వద్దనున్న పత్రికా విశేషాలు బృందానికి, 60 గజాల దూరంలో ముగ్గురు చైనా సైనికులు కనిపించారు. ఇంతలో మరొక ఏడుగురు వచ్చి వారిని కలుసుకున్నారు. కీర్తి శేషుడైన జవహర్‌లాల్ నెహ్రూ ఈ ప్రాంతం సందర్శన స్మారకంగా ఈ స్మృతి చిహ్నం ఏర్పాటు చేయబడింది. దీనిదాపులకు వచ్చిన చైనా సైనికులకు, సరిహద్దు అవతల భూభాగంలోనే వున్నారు.

సిక్కిం—టిబెట్ సరిహద్దుల్లో, భారత దళాలకు ఎదురుగా, రెండు డివిజన్ల చైనా సైన్యం వున్నట్లు విశ్వసించబడుతున్నది.

ఈ ప్రాంతంలోని భారతదళాల జనరల్ కమాండింగ్ ఆఫీసర్, భారతీయుల స్థైర్యం అత్యున్నతంగా వున్నదన్నారు. "ఎట్టి అవాంతరపరిస్థితి తెలుత్కొనటానికైనా మేము సిద్ధంగా వున్నాము" అన్నా రాయన.

అయూబ్‌కు రష్యా, బ్రిటన్‌ల లేఖలు

రావల్పిండి, సెప్టెంబరు: 19: రష్యా బ్రిటన్‌లు రెండూ అయూబ్‌ఖాన్‌కు నేడు వేర్వేరుగా లేఖలను పంపించాయి.

అయితే రష్యా బ్రిటన్ దౌత్య ప్రతినిధులు ఇరువురుకూడా తాముఅయూబ్‌కు అందజేసిన లేఖలలోని వివరాలు బయట పెట్టడానికి నిరాకరించారు.

అయితే నిన్న రష్యా, బ్రిటన్‌లు ప్రధాని శాస్త్రికి అందజేసిన లేఖల వంటివే యీ రెండు లేఖలు అని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తుంది.

భారత బలగాలకు అభిముఖంగా చైనీస్ మోహరింపు

గాంగ్‌టక్, సెప్టెంబర్ 20—సరిహద్దు వరకు చైనీస్ సేనలు వచ్చినవని సిక్కిం, భూటాన్‌లోని భారత రాజకీయాధికారి శ్రీ అవతార్‌సింగ్ నిన్న రాత్రి తెలిపారు.

నాథులాపద్ద చైనీస్ సైనికులు భారత బలగాలకు అభిముఖంగా మోహరించినట్లు అప్పటికి పెట్టినట్టివి విలేఖరులు పేర్కొన్నారు.

సక్రమంగా నిత్యావసర వస్తువుల సరఫరా నిర్వహణ

అక్రమ నిల్వలు చేసేవారిపై కఠినచర్యలు: సందా హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20

నిత్యావసర వస్తువుల సరఫరాను, పంపిణీని సమర్థవంతంగా నిర్వహిస్తూ, వాటి ధరలను అదుపులో పెట్టే బాధ్యత పారిశ్రామిక వేత్తలు, వాణిజ్యవేత్తలపైనా వున్నదని పౌర సరఫరాల మంత్రి శ్రీ సందా అన్నారు.

నిత్యావసర వస్తువుల అక్రమంగా దాచడానికి పారిశ్రామికవేత్తలెవ్వరైనా, వర్తకులు వేస్తే అట్టివారు, సమీపదూరాలలోనైనా ప్రభుత్వం అతి కఠిన చర్యలు తీసుకుంటుందని మంత్రి శ్రీ సందా హెచ్చరించారు.

మార్కెట్టులోని నిత్యావసర వస్తువుల సరఫరా నిరంతరము కొనసాగించడానికి, వాటిని ప్రజలకు సరైన విధానంలో పంపిణీ చేయడానికి, ధరలను అదుపులో పెట్టడానికి పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులు, సహకారదారులు సమన్వయంగా కృషి చేయాలని ఢిల్లీ, పలువురు విధానాలకు వెందిన వాణిజ్య సంఘాలతోటి ప్రత్యేక సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ సందా అన్నారు.

సైనిక అవసరాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఈ పరిస్థితిని అందరూ తెలుసుకుని వాణిజ్యవేత్తలు అక్రమ నిల్వలు కొనసాగించరాదు. నిల్వదారులు కూడా తమ భద్రతను తగ్గించుకుని పొదుపు చేయాలి.

నిత్యావసరవస్తువులన్నింటిపైనా కంట్రోలు విధించటం తప్పదన్నారు. ఆహారధాన్యాలపై రేషనింగ్ ఏర్పరచినప్పటికీ, ఇతర వస్తువుల పంపిణీ విషయంలో వాణిజ్య దారులు, సహకారదారులు సంయుక్త సంఘాలు చర్యలు తీసుకోవాలని శ్రీ సందా అన్నారు.

వాణిజ్యవేత్తలు సమస్తం తామే ఒక వ్యవస్థగా సంఘాన్ని ఏర్పాటు చేయాలనీ, ఈ సంఘం వస్తువుల ధరలను నిర్ణయించి అ ధరలకే వస్తువులు విక్రయించబడేటట్లు శ్రద్ధ తీసుకోవాలని శ్రీ సందా సూచించారు.

ఈ వ్యవస్థంతా సంఘం నిర్ణయించిన ధరలకు ఏ వ్యాపారస్తుడయినా అంగీకరించకపోతే అతనిని బహిష్కరించాలి. అటు తర్వాత అతనిపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తే తగిన చర్య తీసుకొనటం జరుగుతుంది.

ఈ వ్యవస్థంతా అధికార సంఘంతో ప్రభుత్వ ప్రతినిధులు వాణిజ్య ప్రతినిధులు, పారిశ్రామిక ప్రతినిధులు, వినిమయదారుల ప్రతినిధులు, ఇతర సంస్థల ప్రతినిధులు ఉండవచ్చునని శ్రీ సందా అన్నారు.

ఢిల్లీలో తమ ఆధ్వర్యతలో ఎత్యున్నతాధికార సంఘం ఒకటి ఏర్పాటు చేయబడుతుందనీ, ఆ సంఘం దేశంలోని సమస్త సరఫరా సంస్థలు, పారిశ్రామికవేత్తలు, వినిమయదారుల ప్రతినిధులు పరిశీలించి విధి సంబంధమైన ప్రణాళికలు రూపొందించాలని శ్రీ సందా సూచించారు.

—:o:—

దేశంలో నిల్వలపైనే ఆధారపడాలి

విదేశాలనుండి ధాన్యం సరఫరా అనుమానాస్పదమని సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 : ప్రస్తుతం జరుగుతున్న యుద్ధం వలన ఏర్పడిన అత్యవసర పరిస్థితి దృష్ట్యా, విదేశాల నుండి ధాన్య సరఫరాలు అనుమానాస్పదం కావటం చేతనూ దేశంలోనే ధాన్యాల నిల్వలపైనే విశేషంగా పనుల ఆధారపడి ఉండాలని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వాలు ధాన్య సేకరణ కార్యక్రమాలను తీవ్రతరం చేయాలనీ, ఉత్పత్తి దారుల నుండి సరాసరి ధాన్యం కొనుగోలుకు ఒక పథకం రూపొందించాలని రాష్ట్రాలకు కేంద్రం సూచించింది.

ఒక లక్ష జనాభాకు సైనిక పట్టణాలలో వెంటనే రేషనింగు అమలు జరపాలని కూడా కేంద్రం రాష్ట్రాలను కోరినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

పాక్ గ్రామాల్లో ప్రతి ఇంటా బంకర్లు

గత జనవరినుండే పోరాటానికి పాక్ సన్నాహం

పాక్ భూభాగంలో సియాల్‌కోట్ సంగతో, సెప్టెంబరు 20 : అంతర్జాతీయ సరిహద్దుకు 10 మైళ్ళ దూరంలోవున్న గ్రామాలన్నింటిలోను ప్రతి ఇంటిలోను పాకిస్తాన్ ప్రభుత్వం ఖర్చుమీద బంకర్లను నిర్మించిందని, నిన్న ఆ ప్రాంతాలు సందర్శించిన పత్రిక ప్రతినిధి వివరిస్తున్నారు.

ఈ బంకర్లను అప్పటప్పుడు నిర్మించటంగాని, లేదా ఒకటి రెండు వారాలకు ముందుగాని, నిర్మించటం పూర్తిగా అసంభవం. అత్యవసర పరిస్థితులలో వాడబడేగా వీటిని నిర్మించారనుకోవటానికికూడా వాటి గిట్టుబడుతుందో లేదో చూస్తే అసంభవమని స్పష్టమే.

కొన్ని నెలలనుండి పాకిస్తాన్ ఈ బంకర్ల నిర్మాణం కొనసాగిస్తూనే ఉన్నది. మారుమూల ప్రదేశాలలోకూడా ప్రతి వీధిలోను, ప్రతి ఇంటిలోనివారూ తీవ్రపోరాటం సాగించాలని పాక్ హైకమాండు అభిమతంగా కనబడుతున్నది.

ప్రకాశంలో ఉండవలసిన గ్రామీణులు ఇప్పటికీ ఈ బంకర్లు ప్రభుత్వం ఎందుకు నిర్మించింది? మన విలేకరులకు సాబ్జ—ఇ—పీర్‌లో ఉండాలని నిర్ణయించుకున్న 40 మంది గ్రామస్థులు తెలియజేశారు.

గత జనవరిలో శ్రీ అయూబ్‌ఖాన్ పాక్ లక్ష్యస్థుడిగా ఎన్నికైన దగ్గరనుండీ ఇంటింటా ఈ బంకర్ల నిర్మాణం కొనసాగుతూనే ఉండని మధ్యవరుసుకుడయిన ఒక గ్రామస్థుడు తెలియజేశారు.

ఈ బంకర్ల నిర్మాణం కొనసాగుతుంటే గ్రామాలలో వాలావరణం అతి ప్రశాంతంగా ఉండేదని ఆ గ్రామస్థులు తెలియజేశారు.

ఈ సంఘటనలు జరిగితే ఆ ప్రాంతంలోని ప్రజలంతటా పారిపోయారు. కొందరు భారత భూభాగంలోకి వచ్చారు. వారికి మన సైనికులు ఆశ్రయం ఇచ్చారు.

ఆ తర్వాత పక్షాల ఇరాలు పాక్ భూభాగంలో ప్రవేశించిన తర్వాత మనుషులు అను ఛాయాచిత్రాలు తీసుకుని, పాకిస్తాన్ ప్రభుత్వం ఈ ప్రదేశాలను పరిశీలించి నిర్మాణం చేపట్టిన విధ్వంసకర ప్రదేశాలుగా ప్రకటించవచ్చు.

—:o:—

మీరు నేలకు

21 నెలలలో రూ. 255

36 నెలలలో రూ. 395

48 నెలలలో రూ. 545

60 నెలలలో రూ. 715

72 నెలలలో రూ. 895

84 నెలలలో రూ. 1095

10 రూ॥ చొ॥ డిపాజిట్ చేసిన

ది యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు : కలకత్తా

యూకో బ్యాంక్ రికరింగ్ డిపాజిట్ స్కీము

- నెలవారి కట్టవలసిన గరిష్ఠ మొత్తం రు. 500/-
- ఒక్కటి చిన్నగాని లేక అంతకంటే పెరిగి సమాహారంగాని అత్యధిక ప్రాతిపదికపట్టు.

ASP/UCO-32/65 T

ధర్మవరం పంచాయతీ సమితి, అనంతపురం జిల్లా.

టెండరు నోటీసు

ఈ క్రింది వివరించిన పనులకు ధర్మవరం పంచాయతీసమితి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసుగారిచే, వారి ఆఫీసులో 30—9—65 తేదీన సాయంత్రము 4 గంటలవరకు సీలువేసి టెండర్లు అందుకొనబడి, అదేదినము (30—9—65) న సాయంత్రం 4—30 గంటలకు తెరువబడును.

పనిపేరు	టెండరు షెడ్యూలు ఖరీదు	అమ్ముకొను మొత్తము	పని పూర్తి కావలసిన కాలము	కంట్రాక్టు స్వభావం
	రు.	రు.	రు.	
పంచాయతీసమితి ఆఫీసు భవనము నిర్మించుట.	15—00	0—30	1180	1సం.	ఎల్. ఎస్. కంట్రాక్టు

టెండరు షరతులు వివరములు, నిర్ణీత ఫారములు, షెడ్యూళ్ళు, ప్లానులు కావలసినవారు 24—9—65 తేదీనుండి 29—9—65 తేదీ వరకు ఆఫీసు పనిదినములన్నింటిలో, పైన తెలిపిన టెండరు షెడ్యూళ్లు ఖరీదుకు ధర్మవరం సబ్—ట్రెజరీలో "పంచాయతీ సమితి ఫండ్స్—ధర్మవరం" అను ఖాతాకును సేల్సుటాక్సు మొత్తమును "XIIX—ఎ సేల్సు టాక్సు" అను ఖాతాకును జమకట్టి పొందిన రశీదు దాఖలుపరిచి, పొందవచ్చును. మరియు పైన తెలిపిన ఎర్నెస్టు డిపాజిటు సొమ్మును ధర్మవరం సబ్—ట్రెజరీలో "పంచాయతీసమితి ఫండ్స

రిజిస్టర్డు పత్రికలు ఆక్ట్ నెం. 10-10-65 పూర్వం ఎ. నాడు పాలపాయం (కర్నూలు)తో తినికుంటేఉబ్బసం రొమ్ముపడిశం దగ్గు, పూపిరాడకపోవడం మొదలైనవి నివారణమగును జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager Shri Mahatma Nagababa, Ayurvedashram P O Chirakot.U.P

ట్రైనింగ్
వెలు 120 రు. నుండి 220రు. జీతములు గల టెలిఫోను ఆపరేటర్లనుగను, టెలిగ్రాఫిస్టులనుగను, సిగ్నలర్లనుగను, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లనుగను, P. U. C; H. S. C, S.S.L.C. and Matric Passed or failed Boys & Girls)కు శిక్షణ యివ్వబడును. 1రు. ఎం. ఒ. పంపిన ప్రాస్పెక్టస్ & అప్లికేషన్ ఫారము అడ్మిషనుకు పంపబడును.
Principal, B. T. &T. T College, Brodipet, Guntur-2 (Regd. By Govt)

గొంతుగనొప్పి?
పెప్సీ
శీఘ్రముగా నివారణ నిచ్చును!
పెప్సీలోని గొంతుగ నొప్పి, జలుబులు, మరియు బ్రోంకైటిసనేవి... శీఘ్రముగా కమ్మని రకపు నివారణ నేయును. ఇది పిల్లలకు కూడ సురక్షితమైనది.
అన్ని ఆకరల్ స్టోర్స్ మరియు కెమిస్టులవద్ద లభించును.
PEPS
SHBI-FP-7 TEL

మద్రాస్ స్టేట్ కు ఏజంట్లు
మెస్సర్స్ మోతీ & కంపెనీ,
పి. ఒ. బాక్సు నెం: 1802, మద్రాస్-1

ది ఎమ్మిగనూరు స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్,
రిజిస్టర్డ్ ఆఫీస్,
కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ కాలనీ, తార్ నెం: 326/1, ఎమ్మిగనూరు పి. ఒ. (కర్నూలు జిల్లా)
నోటీసు
పై ఎమ్మిగనూరు స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ యొక్క సాధారణ వార్షిక సర్వసభ్య సమావేశము కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు (పి. ఒ.) యందున్న, కంపెనీ రిజిస్టర్డు ఆఫీసులో 1965 సంవత్సరం 29 వ తేదీ సోమవారము ఉదయము 11 గంటలకు జరుగును కంపెనీ సభ్యులకు ప్రత్యేకముగా విడిగా పంపబడునట్టి నోటీసులందు వివరించిన కార్యక్రమములను నడుపుటకు సమావేశమగును.
కంపెనీ షేర్ ట్రాన్సఫర్ పుస్తకము మరియు మెంబర్ల రిజిస్టరును, 1965 నవంబరు 22 వ తేదీ నుండి 1965 డిసెంబరు 6 వ తేదీ వరకు (రెండుదినములు కలిసి) మూసియుంచబడును.
బోర్డువారి అనుమతితో,
ఫర్ ది ఎమ్మిగనూరు స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్,
ఫర్ ప్రొ ఎం. జి. జెన్సీస్,
(సం ఎం రామన్న),
మేనేజింగ్ డైరక్టర్, మేనేజింగ్ ఏజంట్స్.
తేది 12—9—1965, ఎమ్మిగనూరు.
గమనిక: సమావేశమునకు హాజరై వోటు చేయు హక్కు గల ప్రతి సభ్యుడు, తనకు బదులుగా వోటు చేయుటకై ఒక ప్రాక్సీని నియమించవచ్చును. ఈ ప్రాక్సీ కంపెనీ సభ్యుడుగా నుండనక్కరలేదు.

భారత్ వాదానికి మలేసియా మద్దతు

కాశ్మీర్ సమస్యపై పాతతీర్మానాలను పస్తుతం తిరగతోడరాదని మండలికి హెచ్చరిక

జత్యరాజ్యసమితి, సెప్టెంబర్ 19 :

భారత్-పాకిస్తాన్ దేశాల మధ్య ప్రస్తుతి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నదనీ అంతర్జాతీయ శాంతి భద్రతి రక్షణలో ప్రమాదం తలెత్తిన బాధ్యతను మండలి నెరవేర్చగలిగేదీ, లేనిదీ భారత్ పాకిస్తానిల మధ్య పరిస్థితిని దిక్కు దిద్దేందుకు తీసికొనే చర్యపై ఆధారపడి ఉన్నదనీ మలేసియా ప్రతినిధి శ్రీ రాధాకృష్ణరమణి నిన్న భద్రతా మండలి సమావేశంలో మాట్లాడుతూ హెచ్చరించారు.

ఈనెల 6 వ తేదీన భద్రతామండలి తీర్మానంలో పేర్కొన్న ఆగస్టు 5 వ తేదీకి ప్రాముఖ్యత విమోలేదని జోర్డాన్ ప్రతినిధి చేసిన వాదాన్ని శ్రీ రమణి నిశితంగాఖండిస్తూ, దేశవిభజననాడే భారత్, పాకిస్తాన్ల మధ్య చిక్కులు ప్రారంభమై నేటివరకూ కొనసాగుతున్నా యన్నారు.

ఈ దేశాల మధ్య అప్పుడప్పుడు హింసాచర్యలు జరుగుతున్నాయంటూ శ్రీ రమణి ఇలా అన్నారు : "గత ఆగస్టు 5 వ తేదీన ఒక సంఘటన జరిగింది. సమితి కార్యదర్శి నివేదిక దృష్ట్యా, సెప్టెంబరు 6 వ తేదీ తీర్మానంలో పేర్కొన్న ఆగస్టు 5 వ తేదీకి ప్రాముఖ్యత వుంది. ఈ తీర్మాన ప్రతిపాదకులు నవ్వులాట కోసం తీర్మానంలో 5 వ తేదీని పేర్కొనలేదు. లేదా కాలండర్‌లో ఆ తేదీ చూస్తూ కూర్చొనడం వారికి సరదా కాదు. సెప్టెంబరు 3 వ తేదీనాటి సమితి కార్యదర్శి నివేదికలో ఏడుచోట్లకు తక్కువ లేకుండా ఆగస్టు 5 వ తేదీని పేర్కొనడం జరిగింది. ఆలోజన పాకిస్తాన్ విద్రోహులు పొరుగున్నులో యుద్ధవిరమణరేఖనుదాటి భారత స్థావరాలపై దాడిచేశారు. ఆలోజనా ఆ తర్వాతా అనేక సంఘటనలు జరిగాయి. ఇందువల్ల ఈ తేదీ ప్రాముఖ్యాన్ని గురించి ఇంతకన్నా ఎక్కువగా చెప్పవలసిన అవసరం లేదు.

"సమితి ఎంతకాలంగా వుందో, బహుశా అంతకాలంనుంచీ భారత, పాకిస్తాన్‌ల మధ్య కాశ్మీర్‌పై సంఘర్షణ ఉన్నట్లుగా వుంది. సమితి ఉన్నంతకాలం యీ సంఘర్షణ వుంటుందేమో అని భయం కూడా వేస్తోంది. ఈ పరిస్థితులలో ఏవో కొన్ని పత్రాల నుంచి, ప్రకటనలనుంచి కొన్ని భాగాలను చదివి, ప్రజలను కలవరపరచడానికి ఎంతో అవకాశం వుంది.

"అయితే భద్రతామండలిముందు నేడు ఉన్న సమస్య చాలా పరిమితమైనది. దీనికి విస్పష్టంగాను, అసందిగ్ధంగాను సమాధానం కావాలి.

"మరో విషయాన్ని కూడా సభ్యులు గుర్తించాలి. కాశ్మీర్ సమస్యపై మండలి సమావేశాన్ని భారతదేశంగాని, పాకిస్తాన్‌గాని కోరలేదు. సమితి కార్యదర్శి నివేదికపై సభ్యుల అభిప్రాయాన్ని బట్టి, మండలి అధ్యక్షుడే యీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు."

పాకిస్తాన్ కుచర్యలు

కాశ్మీర్ సమస్య శాశ్వత పరిష్కారం కన్నాజే జరగాలంటూ పాకిస్తాన్ చేస్తున్న వాదాన్ని మలేసియా ప్రతినిధి ప్రస్తావించి, ఒక దెబ్బతో రెండు పక్షులను కొట్టాలని పాకిస్తాన్ చూస్తున్నట్లుగా ఉన్నదంటూ ఇలా అన్నారు :

"విద్రోహులను పంపడంలో పాకిస్తాన్‌కు రెండో ఉద్దేశం ఉన్నట్లయితే, అది రెండు లాభాలను పొందాలని చూడడమే. భారత సైన్యంతోగల విభేదాలను ప్రత్యక్ష చర్యల ద్వారా పరిష్కరించుకొంటామని 1962 నవంబర్‌లో చేసిన వాగ్దానం నుంచి తప్పుకుంటూ, కాశ్మీర్‌లో జనవాక్య నిర్ణయం జరగాలన్న 1962కు ముందు వాదాన్ని తిరగతోడడంగా కనిపిస్తోంది.

"ప్రస్తుత యుద్ధవిరమణకు జనవాక్య నిర్ణయాన్ని మండలి షరతుగా పెట్టినట్లయితే సంఘర్షణ నివారణకుకాక, దీనిని కొనసాగించడానికే ఒక దేశానికి ప్రోత్సాహం ఇచ్చినట్లు అవుతుంది.

"భద్రతామండలి ప్రస్తుత ఆందోళన యుద్ధవిరమణను సాధించడమే. ఈ విషయం సెప్టెంబరు 4, 6 తేదీల తీర్మానాలలో స్పష్టంగా వుంది. అంతేకాని పాత తీర్మానాలను తిరగదోడడంగాని, భవిష్యత్తులో యీ సమస్య శాంతియుతంగా పరిష్కారం కాగలదన్న ఆశాభావాన్ని వెలిబుచ్చడంగాని, ప్రధాన లక్ష్యం నుంచి దృష్టిని మళ్లించడం గాని కాదు."

యుద్ధ విరమణకు సంబంధించి భారత్ పాకిస్తాన్‌లు రెండూ కొన్ని షరతులను విధించాయన్న ఉథాంట్ నివేదికలోని అంశాన్ని ప్రస్తావించి, ఉభయ దేశాలకు సమితి కార్యదర్శి ఒకే విధమైన ఉత్తరాలు రాసినప్పటికీ వాటి జవాబులు విభిన్నంగా ఉన్నాయని శ్రీ రమణిలన్నారు. భారత దేశం వెంటనే సమాధానం ఇవ్వగా, పాకిస్తాన్ జాప్యం చేసిందనీ, ఈ తెంతకే గల తేడాను నివేదికలో చూపడం సమంజసమనీ అన్నారు.

సెప్టెంబరు 14 వ తేదీనాటి శ్రీ లాల్ బహదూర్ లేఖలోని కొన్ని భాగాలను శ్రీ రమణి చదివి సమితి తీర్మానానికి భారత్ అనుకూల వైఖరిని ప్రదర్శించగా, పాకిస్తాన్ అందుకు భిన్నంగా వ్యవహరించిందన్నారు.

యుద్ధ విరమణ రేఖను తాము దాటమని హామీ ఇవ్వడానికి భారత దేశం మొదటి నుంచీ సిద్ధంగా ఉండగా, పాకిస్తాన్ అలాంటి హామీని ఇవ్వడానికి అంగీకరించలేదన్నారు.

యుద్ధ విరమణకు బేషరతుగా భారత దేశం అంగీకరిస్తూంటే పాకిస్తాన్ అందుకు కొన్ని షరతులను విధించడం శోచనీయమన్నారు.

ఈ సంఘర్షణలో తమ దేశ పౌరులను అనేక మందిని చంపారనీ, యీ పోరువల్ల తమ దేశం ఎన్నో ఇబ్బందులకు గురి అవుతోందని పాకిస్తాన్ న్యాయశాఖామంత్రి చెప్పిన మాటలను శ్రీ రమణి ప్రస్తావించి భారత దేశం కూడా యింత విషాదకర స్వరూపాన్ని చిత్రించగలదన్నారు.

(మిగతా 2 వ పేజీలో)

పాక్ స్థావరాలపై భారత విమానాల వీర విహారం

రెండు శత్రు విమానాలు కూల్చివేత; శత్రు శతఘ్ని స్థావరాలు, భారీ శకటాలు ధ్వంసం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 : నిన్నటి పాకిస్తాన్‌లోని చవిండాపై జరిగిన వైమానిక పోరులో భారత విమానాలు రెండు పాక్ సాబర్‌జెట్ విమానాలను కూల్చివేశాయి. సియాల్‌కోట్—పఠాన్‌కోట్ రైలుమార్గానికి సుమారుగా మధ్యప్రాంతంలో ఈ పోరు జరిగింది.

భారత్‌కు చెందిన ఒక గ్నాట్ విమానం దెబ్బతిన్నది. మన విమాన చోదకుడు, విమానంలోనుంచి, భారతదళాల అధీనంలోవున్న ఒక ప్రాంతంలో సురక్షితంగా దూకివేశాడు.

పఠాన్‌కోట్‌కు ఈశాన్యంగావున్న శత్రు స్థావరాలపై మన కాన్‌బెర్రా విమానాలు నిన్న విజయవంతంగా బాంబుల వేశాయి.

భారత వైమానికదళ విమానాలు, పశ్చిమ పాకిస్తాన్‌పై వీరవిహారంచేసి, అరు శత్రు టాంకులను, లాహోర్‌రంగంలో నాలుగు, సియాల్‌కోట్ రంగంలో ఏడు, మొత్తం 11 భారీ శకటాలను ధ్వంసం చేసివేశాయి. రెండు పాక్ శతఘ్ని స్థావరాలను కూడా మన విమానాలు నిర్మూలించివేశాయి. పాక్ విమానాలు ప్రతిఘటించలేదు.

ఛోగిల్ కాల్వపైవున్న ఒక వంతెన కూడా ధ్వంసం చేయబడింది.

అంబాలాలో 3 సార్లు విమానదాడి హెచ్చరిక

అంబాలా, సెప్టెంబరు 20: అంబాలా నగరంలోనూ, కంటోన్మెంట్ ప్రాంతంలోనూ, నిన్న రాత్రి మూడుసార్లు విమాన దాడి హెచ్చరిక సంకేతం యివ్వబడింది.

లుధియానాలో కూడా, సాయంత్రం 7.30 గంటలనుండి 8.20 గంటల మధ్యగా వైమానిక దాడి హెచ్చరిక యివ్వబడినట్లు అక్కడనుండి వార్త అందింది.

పశ్చిమ జర్మనీ ఫెడరల్ ఎన్నికలు

ఎర్హార్ పార్టి ఘనవిజయం

బాన్, సెప్టెంబర్ 20: పశ్చిమ జర్మనీ ఫెడరల్ ఎన్నికలలో ఛాన్సలర్ ఎర్హార్డ్‌కు చెందిన క్రిస్టియన్ డెమొక్రటిక్ పార్టీ ఎవ్వరూ వూహించనంత ఘన విజయాన్ని సాధించింది. పోలు జరిగిన వోట్లలో నూటికి 47.5వోట్లతో వర్ధిత ఈ విజయం శ్రీ ఎర్హార్డ్‌కు వ్యక్తిగత విజయంగా భావిస్తున్నారు.

ఈ ఎన్నికలో ఈయన ప్రతిపక్షం సోషల్ డెమొక్రాటిక్ పార్టీ వోడిపోవటం సంగతి అలా వుంచి, తన పార్టీలో తన నాయకత్వం పట్ల విముఖంగా వున్న శక్తివంతమైన కొన్ని వర్గాలు కూడా గట్టిగా దెబ్బతిన్నవి.

"ఇది జర్మనీ ప్రజాస్వామ్యానికి విజయం. నేను ఆశించిన దానికి మించిన విజయం" అని శ్రీ ఎర్హార్డ్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

ప్రతిపక్ష నాయకుడు హెర్ బ్రాంట్ మాట్లాడుతూ క్రిస్టియన్ డెమొక్రాట్లకు ఇది పూర్తి విజయం కాదన్నారు. పాత సుస్థిర ప్రభుత్వంలోని పార్టీల నోట్లు కొన్ని తగ్గాయన్నారు.

—:o:—

శ్రీ హాథీరామ్‌జీ మఠం మహంతి సస్పెన్షన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్య

తిరుపతి, సెప్టెంబరు 17 : తిరుపతిలోని శ్రీ హథీరామ్‌జీ మఠంలో తాత్కాలిక మహంతిగా ఉన్న శ్రీ దిగ్దర్శనరాజేంద్ర రామదాసును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. భారతదేశంలో పెద్ద, సంపన్నమైన మఠాలలో శ్రీ హథీరామ్ మఠం ఒకటి. ఈ మఠానికి దేశమంతటా కోట్ల రూపాయల విలువగల ఆస్తులు ఉన్నాయి.

మఠం ఆస్తుల దుర్వినియోగం, తన హోదాకు తగినట్లు విధులను నిర్వహించలేదనే ఆరోపణలు మొదలైనవాటిని దర్యాప్తు చేసేందుకు ముందుగా మహంతిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వు జారీచేశారు.

తిరుపతిలోని, మత ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ సూర్యారావు నాయక్ తీసుకున్నారు.

శ్రీ హాథీరామ్‌జీమఠం మహంతులే ఇటీవల వరకు 90 ఏండ్లపాటు తిరుపతి దేవస్థానానికి సర్వహక్కులతో ధర్మకర్తలుగా ఉండేవారు. దేవస్థానం ఆస్తులు దుర్వినియోగం జరుగుతున్నాయనే ఆరోపణపై దేవస్థానం నిర్వహణను ధర్మకర్తల సంఘానికి అప్పగిస్తూ ప్రభుత్వం ప్రత్యేక శాసనంచేసింది.

గ్రామీణ స్వచ్ఛంద దళాల వినియోగం

రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం: శాంతిరక్షణ, అధికాహారోత్పత్తి సాధనలకు చర్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 20 :

రాష్ట్రంలో శాంతి రక్షణకు, అధికాహారోత్పత్తిని సాధించేందుకు గ్రామీణ స్వచ్ఛంద సేవాదళాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నేడు నిశ్చయించింది

ముఖ్యమంత్రి శ్రీకామరాజ్ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం నేటి ఉదయం సచివాలయంలో సమావేశమైంది.

పై లక్ష్యాలను సాధించడంలో గ్రామీణ స్వచ్ఛంద దళాన్ని వినియోగించుకోవాలనే తీసుకొనే చర్యలను గురించి జిల్లాపరిషత్తుల పంచాయితీ సమితుల పంచాయతీల అధ్యక్షులతో చర్చించడానికి మంత్రులు వచ్చేవారం జిల్లాలలో పర్యటించాలని కూడా మంత్రివర్గం భావించింది.

జంట నగరాలలో నెలకు రెండు వేల మంది వంతున పౌరరక్షణ చర్యలలో శిక్షణ ఇవ్వాలని కూడా మంత్రివర్గం నిశ్చయించింది. అదనపు పోలీసు ఇన్‌స్పెక్టర్‌జనరల్ శ్రీ శివకుమార్‌లాల్ యీ శిక్షణ యిస్తారు. ఈ శిక్షణను మొత్తం ఇరవై వేల మందికి యిస్తారు. ఇంతవరకు హైదరాబాదులో ఒక ప్రాంతంగా ప్రకటించ లేదు.

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంత్‌రాయ్ మెహతా దుర్మరణానికి సంతాపం తెలుపుతూ మంత్రివర్గం మరో తీర్మానం చేసింది.

—:o:—

విజయవాడ జ్యూట్ వర్తకుల సంఘం

రక్షణనిధికి రు 5111 11 లు కానుక

విజయవాడ, సెప్టెంబరు 16: విజయవాడ జ్యూట్ ట్రేడర్స్ అసోసియేషన్ వారు భారతప్రధానికి రక్షణనిధికిరు5111.11లు పంపారు.

ఇవి చదివేరా?
విద్యాదర్శిని:-మీ పిల్లల బాగుకై పనికొచ్చే కొన్నివందల ఉపయోగ విద్యా వివరాలు రూ.3-00
చేతిపనులు:-ధనసంపాదనకు పనికొచ్చే అనేక వందలమంది సరుకులు చేసే సులభ మార్గాలు రూ.3-50
మంత్రశక్తి:-మీకోర్కెలు సిద్ధింపజేసే అనేక మంత్రాలు వాటి గొప్ప రహస్యాలు, సాధన మార్గాలు. రూ.3-50
జీవితరహస్యాలు: మీదాపుత్యసూత్రాలు వింటినే తెలుసుకోదగ్గ అనేక కామసూత్రాలు రూ.3-50
యువతి:-స్త్రీలను గురించి తెలుసుకోదగ్గ అనేక మంచి కుతూహల విషయాలు. రూ. 3-50.
సంతానము:-అవసరం లేనపుడు గర్భం రాకుండా 60 నవీన సులభ మార్గాలు రూ.3-50
పోస్టుఖర్చులుదీసం, దేశసేవ ప్రచురణలు, ఏలూరు.
ఆంధ్రకు వ్రాస్తే వి.పి.పోస్టుద్వారా పంపబడును.

ఇకముందు ముడీస్ టీ వాడండి!
తాజా గుణమునకు సాటిలేనిది—అతి రుచికరముగా చేయబడినది
• సురక్షితమైన ప్యాకింగ్


* సంపూర్ణమైన రుచిని కాపాడుట కొరకు, అన్ని రకముల మరియు అన్ని సైజుల ముడీస్ ప్యాకెట్లు మాత్రమే, పైన అట్టపెట్టె తోను లోన నంచి తోను తయారు చేయబడినవి.
ముడీస్ టీ చాలమంచి రుచికరం
సొమ్ములకు ఎక్కువ ఫలదాయకం
TEL

అంధ్రాయూనివర్శిటి వాల్తేరు
టెండరు నోటీసు
నెం AAI-55/31 తేది 15-9-65
ఆంధ్రా యూనివర్శిటి ఆవరణలో అతిథి గృహము (గెస్ట్ హౌస్) పిల్మంటుటకు సీలు చేసిన టెండర్లు రిజిస్టార్, ఆంధ్రా యూనివర్శిటి, వాల్తేరువారికి 12-10-1965తేదీ సాయంత్రము 4 గంటల వరకు కొరిడబడునవి. షెడ్యూళ్లు మరియు స్పెసిఫికేషనులు దరకాస్తు చేస్తూ వాటి కరీదు క్రింద రు. 150/-లు చెల్లించి రిజిస్టార్‌వారివద్ద నుండి పొందగలరు. టెండరు షెడ్యూళ్ళు 22-9-65 తేదీనుండి యివ్వబడును.
ఎ.ఎస్ సీతారామయ్య,
అసిస్టెంట్ రిజిస్టార్ (కాంట్రాక్ట్స్)
యూనివర్శిటి ఆఫీసు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్స్ ప్రాజెక్టు డివిజన్
మంజూరు నాగార్జునసాగర్ ప్రాజెక్టు
మూసివేయబడిన ప్రకటనలకు సంబంధించి నోటీసు నం. 17/65 66
ఈ దిగువ నుదహరించిన పనులకు టెండర్లు తీసుకొనుట తేది 30-9-65 తేది సాయంకాలము 4-00 గం.ల వరకు పొడిగింపబడినది.
పనులు: (1) నాగార్జునసాగర్ కుడికాలువ త్రవ్వకము మై. 121-6-613నుండి మై. 122-1-613 వరకు.
(2) నాగార్జునసాగర్ కుడికాలువ త్రవ్వకము మై. 122-1-613 నుండి మై. 122 5 283 వరకు.
(3) నాగార్జునసాగర్ కుడికాలువ త్రవ్వకము మై. 122-5 283 నుండి మై. 123-3-273 వరకు.
(4) నాగార్జునసాగర్ కుడికాలువ త్రవ్వకము మై. 123-3-273 నుండి మై. 123-7-273 వరకు.
దరఖాస్తు ఫారములు తీసుకొనుట తేది 9-65.
షెడ్యూలు ఫారములు సప్లయి చేయుతేది 5 10-65
పైన నిబంధనలన్నియు ప్రధముగా ప్రచురించిన టెండరు నోటీసు నెంబరు 17/65 66 ప్రకారం.
(సం) ఎ వి రామనరాజు
సూపరింటెండింగ్ ఇంజనీర్,
నాగార్జునసాగర్ కాలువలవర్కులు, లింగంగుంట

ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్
టెండరు నోటీసు నెం 21
సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి., ముషీరాబాద్, హైదరాబాద్-20 వారి కార్యాలయం క్రింద తెలిపిన పనికి సీలువేసిన కవర్లలో టెండర్లను రిజిస్టర్డ్ పి. డబ్ల్యు. డి., హైదరాబాద్, రైల్వేస్ మరియు మునిసిపాలిటీ కంట్రాక్టర్లనుండి కొరబడుచున్నవి. టెండర్లు 11 10 1965 మధ్యాహ్నం 2-30 గంటలవరకు సదరు ఆఫీసరువారి కార్యాలయము. అందుకు ఆరోజు మధ్యాహ్నం 3-00 గంటలకు తెరువబడును.

వ.నెం.	పని పేరు	కాంట్రాక్టు నిధము	ధరావతు సొమ్ము
1.	పొన్నూరు (గుంటూరు జిల్లా) వద్ద బస్ స్టేషన్ నిర్మాణము.	కె 3	రు. 3,290/-

రిజిస్టరుకాని కంట్రాక్టర్లుకూడ టెండరు పెట్టవచ్చును. కాని వారు టెండర్ దాఖలు చేసేముందుగా తమ సర్టిఫికేట్, అనుభవము, ఇన్‌కంటాక్సు క్లియరెన్సు వగైరా వివరాలు సర్టిఫికేట్లు రిజిస్టరు చేసుకొనవలెను. ఒక్కొక్క టెండరు షెడ్యూలుకు రు. 5 10 పైన టెండరు వెల్లించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి., గుంటూరు లేక సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి., ముషీరాబాద్ హైదరాబాద్-20 వారి వద్దనుండియు 25 9-1965 తేదీనుండి పొందవచ్చును.
పైపనికి సంబంధించి డ్రాయింగులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి., గుంటూరు లేక సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి., ముషీరాబాద్, హైదరాబాద్ 20 వారి కార్యాలయములో ఆఫీసు వేళలలో తనిఖీకి లభించగలవు. ధరావతుసొమ్ము లేకుండ టెండర్లు నిరాకరించబడును. ధరావతు సొమ్మును నగదు లేక బ్యాంకి డ్రాఫ్టువ్వరా ఎ. ఎ. ఎ. కౌంట్స్ ఆఫీసర్, ఎ. పి. ఎస్. ఆర్. టి. పి., ముషీరాబాద్, హైదరాబాద్-20 వారికి చెల్లించవలయును. చెక్కులు అంగీకరించబడవు.
(సం) ఎస్ గోపాలన్,
సూపరింటెండింగ్ ఇంజనీర్.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd by S Radhakrishna at the Andhra Patrika Press Gandhi Nagar Vijayawada-2 Editor: S Sambhu Prasad. Phone Vijayawada 2667 2660.

ధ్వంసమైన శత్రుటాంకులు శతఘ్నులు గుట్టుపడిన దృశ్యం

చాంబ్, సియాల్‌కోటురంగంలో విజయాలు మన సేనల పరాక్రమానికి నిదర్శనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19 : చాంబ్, సియాల్‌కోట్ రంగాలలో జరిగిన పోరాటంలో పాకిస్తాన్ దళాలు ఘోర పరాజయం పొంది, చిన్నాభిన్నమయిన చిప్పలు పుష్పంగా నిపిస్తున్నాయని యుద్ధరంగానికి వెళ్లిన ప్రెస్ ట్రస్టు ఆఫ్ ఇండియా విలేఖరి శ్రీ చక్రపాణి తెలియచేస్తున్నారు.

శత్రువు మన దళాలతో తలపడినప్పుడల్లా మన సేనలు శత్రుసేనలను చిన్నాభిన్నం చేశాయి.

సియాల్‌కోట రంగంలో ఒకచోట శత్రువు వినియోగించిన అమెరికన్ టాంకులు, ఇతర సామగ్రి శిథిలాలు ఎక్కడపడితే అక్కడ కనిపించాయి. అక్కడక్కడ శత్రు సేనలు వినియోగించిన చిన్నతరహా ఆయుధాల శిథిలాలు కూడా కనిపించాయి. రెండు రోజులక్రితం అక్కడ జరిగిన భీకర పోరాటం ఫలితమే ఆ శిథిలాలని మనసైనికులు చెప్పారు. తమ ప్రతిష్ఠకు అవమానమనుకున్న సియాల్‌కోట రంగంలో పాకిస్తాన్ 100 టాంకులమైగా గుప్పించింది.

ఒక్కరోజు పోరాటంలో సియాల్‌కోట రంగంలోనే మన దళాలు 52 శత్రు టాంకులను మట్టుపెట్టాయి. ఈ పోరాటంలో మనం కేవలం ఆరు టాంకులే కోల్పోయాము.

ఒకప్పుడు చాంబ్ రంగంలో అజేయంగా కనిపించిన శత్రుసేనను మన దళాలు వెనక్కి తరిమివేశాయి. ఇప్పుడు శత్రుదళాలు ఆత్మరక్షణలో మునిగివున్నాయి.

ఇతర విలేఖరులతో పి.టి.ఐ. విలేఖరి సియాల్‌కోట రంగంలో ఒక ప్రాంతానికి వెళ్లేసరికి అక్కడికి కొంత దూరంలో ఒక చోట టాంకుల యుద్ధం మోత వినబడుతూనే ఉన్నది. కందకాలలోను, ఇతరత్రా ఉన్న మన సైనికుల స్థైర్యం విలేఖరులకు ఆశ్చర్యం కలిగించింది.

దళాధిపతి పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ మన సేనల ఘన విజయాలకు కారణంవారికి ఇవ్వబడిన శిక్షణే అన్నారు. దీనికంటే ముఖ్య కారణం మనవారి ధైర్య సాహసాలేనని ఆయన తెలియజేశారు. పత్రికా విలేఖరులు దళాధిపతితో మాట్లాడుతుండగానే శత్రు విమానాలు నాలుగు సాబర్ జెట్‌లు ఈ ప్రాంతంలోకి ఎగిరివచ్చాయి. అవి క్రిందుగా ఎగిరివచ్చినప్పుడు మన సేనలు శతఘ్నులతో కాల్పులు జరిపారు. నాలుగు వేపులా పొగలు కమ్ముకొనిపోయాయి. శత్రు విమానాలు ఎటో ఎగిరిపోయాయి.

ఈ సంఘర్షణలో మనవేపు ఇద్దరు అధికారులకు స్వల్పంగా గాయాలు అగిలాయి. వారికి అక్కడికక్కడే చికిత్సచేశారు. ఇలాంటి సంఘర్షణలు జరిగినప్పటికీ మనవారు చిరునవ్వుతోనే పోరాటంలో పాల్గొంటున్నారు.